సాక్షి 24|7

చిత్తూరు

మంగళవారం 1-8-2017



గుండెలు పిండే వ్యథ: బాణసంచా పేలుడులో ప్రాణాలు కోల్పోయిన బిడ్డ మంజునాథ్ మృతదేహాన్ని పోస్టుమార్టం తర్వాత ఇంటికి తీసుకువెళ్తూ రోదిస్తున్న తండ్రి


అమ్మానాన్న చనిపోయారు. కొద్దో గొప్పో అన్నం పెడుతున్న తాతకు కళ్లు కనిపించడం లేదు. గత్యంతరం లేక బాణసంచా కేంద్రంలో చేరితే ఆదివారం రాత్రి పేలి ప్రాణాలే కోల్పోయాడు 14 ఏళ్ల మణికంఠ

బాల్యంలో ఏనాడు సంతోషాన్ని చూడని పదమూడేళ్ల మంజునాథ్ కూడా తన పసిచేతులతో బాణసంచా తయారీలో పనిచేస్తున్నాడు. ఆకస్మిక పేలుడుకు ఈ చిన్నారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

పాపం పసివాళ్లు

- బాలకార్మికులుగా మారుస్తున్న పేదరికం
- ప్రమాదం అంచున పనిచేస్తున్న చిన్నారులు
- బాణసంచా తయారీలోనూ చిట్టిచేతులు
- ప్రాణాలే కోల్పోతున్నా పట్టని వైనం
- చట్టాలున్నా ఆదుకునే చర్యలేవి?

పాపం పేద చిన్నారులు..ఊహ తెలిసినప్పటి నుంచే చిట్టి చేతులతో పనులు చేస్తున్నారు. కుటుంబ నేపథ్యం..పేదరికం వీరిని బాల కార్మికులుగా మారుస్తున్నాయి. బడి బాట తెలియదు వీరికి. ఆప్యాయతానురాగాలకూ నోచని పసి హృదయాలు రోజంతా కఠిన పరిస్థితుల మధ్య నలిగిపోతున్నాయి. తాము చేస్తున్న పని ఎంతటి ప్రమాదకరమో కూడా తెలియదు. ఇలానే ఆదివారం రాత్రి తిరుపతిలో బాణసంచా పేలుడులో ఇద్దరు చిన్నారుల బతుకులు బుగ్గిపాలయ్యాయి. శరీరాలు గుర్తించలేనంత ఛిద్రమయ్యాయి. అక్రమ బాణసంచా తయారీ కేంద్రాలపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులకు పట్టడం లేదు. బాల కార్మిక చట్టాలూ ఇలాంటి చిన్నారులను కాపాడలేకపోతున్నాయి.



తనిఖీలు చేస్తున్నాం

రెగ్యులర్‌గా మా పరిధిలోని షాపుల వద్ద, ఇటుక బట్టీలు, పరిశ్రమల వద్ద నిత్యం తనిఖీలు నిర్వహిస్తూనే ఉన్నాం. 14 ఏళ్ళలోపు పిల్లలతో పనిచేస్తే యజమానులను బాధ్యులను చేస్తూ కేసులు నమోదు చేస్తున్నాం. 14 ఏళ్ళు దాటిన వారి వేతనంలో ఉన్న తేడాలను గుర్తించి యజమానుల నుంచి సంబంధిత బాల కార్మికుడి అకౌంట్‌కు డిపాజిట్ చేస్తాం. ఎక్కడైనా బాల కార్మికులు కన్పిస్తే సమాచారం ఇవ్వండి.

–విద్యాసాగర్, డిప్యూటీ లేబర్ కమిషనర్

టపాసుల ముసుగులో
జిలెటిన్ స్టిక్స్

- పోలీసుల అనుమానం
- నిందితుడు ఖల్ నాయక్ పరారీ
- పోలీసు బృందాల గాలింపు
- రౌడీషీట్ నమోదు





పేలుడు ధాటికి కుప్పకూలిన గోడౌన్ (ఇన్‌సెట్) ఖల్‌నాయక్


తిరుపతి క్రైం: తిరుపతిలోని పద్మావతి నగర్‌లో బాణసంచా తయారీ కేంద్రం పేలుడు ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఇక్కడ జిలెటెన్ స్టిక్స్ తయారు చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. గ్రానైట్ క్వారీల కోసం తయారుచేస్తున్నట్లు భోగట్టా. ఆదివారం నాటి ప్రమాద తీవ్రతను గమనిస్తే జిలెటిన్ స్టిక్స్ ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. లేకుంటే ఇంతటి విస్ఫోటనం ఏర్పడదంటున్నారు. వీటి తయారీకి అనుమతి లేదు. ఇద్దరు చిన్నారులను పొట్టన పెట్టుకున్న ఈ ప్రమాదానికి సంబంధించి సూత్రధారి ఖల్‌నాయక్ అలియాస్ రఘు పరారీలో ఉన్నాడు. ఏడు పోలీస్ టీంలు గాలిస్తున్నాయి. నిందితుడిపై రౌడీషీట్ తెరుస్తామని

మిగతా 2వ పేజీలో ▶

కుడి ఎడమల దగా

జిల్లాలో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల దందా పెచ్చుమీరుతోంది. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా కాంట్రాక్ట్ గడువు ముగియకముందే కాసులు వెనకేసుకునే పనిలో నిమగ్నమయ్యాయి. నిబంధనలు తుంగలో తొక్కి అందినకాడికి అడ్డంగా దోచేస్తున్నాయి. ఉద్యోగులకు పీఎఫ్, ఈఎస్ఐ లాంటివీ అందించడం లేదు. ప్రతినెలా ఇచ్చే అరకొర వేతనాల్లోనూ భారీగా కోత విధిస్తున్నాయి. కొందరు ఉద్యోగులు కడుపు మండి రోడ్డెక్కుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.

- కాసుల వేటలో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు
- మోసపోతున్న తాత్కాలిక ఉద్యోగులు
- వేతనాల్లోనూ భారీగా కోత
- పీఎఫ్, ఈఎస్ఐలూ చెల్లించని వైనం
- పోస్టులు సైతం అమ్మకానికే!



చిత్తూరు, సాక్షి: ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల తీరు రోజురోజుకూ తీసికట్టుగా మారుతోంది. ఉద్యోగుల వేతనాల్లో భారీగా కోత విధిస్తున్నాయి. అడిగే ధైర్యం లేక.. ఉద్యోగాలు పోతాయేమోననే భయంతో పలువురు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సి వస్తోంది.

యథేచ్ఛగా దోపిడీ

జిల్లాలోని వివిధ విభాగాల్లో సుమారు ఐదు వేల మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. వీరికి ప్రతి నెలా రూ.7 వేల నుంచి రూ.15 వేల వరకు వేతనం వస్తోంది. ఇందులో ఒక్కో ఉద్యోగి నుంచి రూ.2 వేల వరకు నొక్కేస్తున్నారు. దీనికి లెక్కాపక్కా చెప్పడం లేదు. జిల్లాలోని ఐదు ఏజెన్సీలదీ ఇదీ దందా. అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనూ ఇవి కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ అండదండలు ఉండడంతో నిర్వాహకులు మరింత రెచ్చిపోతున్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేసే సిబ్బందినైతే

మిగతా 2వ పేజీలో ▶

వసూల్ రాజాలు

- ప్రభుత్వ పెద్దల పేరుతో దందాలు
- ఉద్యోగాలు... పనులు.. పదవుల ఎర
- యూనివర్సిటీ నుంచి అమరావతి వరకు అక్రమాలు
- సైకిల్ నుంచి కార్లు.. డూప్లెక్స్ బంగళాలకు ఎదిగిన వైనం
- జిల్లాలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మామూళ్ల జోరు

2లో



టపాసుల ముసుగులో జిలెటిన్ స్టిక్స్

▶ మొదటిపేజీ తరువాయి

ఈస్ట్ సబ్‌డివిజినల్ డీఎస్పీ పేర్కొన్నారు. గతంలో కూడా బాణసంచా తయారీ, విక్రయాలు గుర్తించి అరెస్ట్ చేశారు. తిరుచానూరు, గాజులమండ్యం పోలీస్‌స్టేషన్లలో 4 కేసులు నమోదయ్యాయి. ఖల్‌నాయక్ దంపతులకు స్థల మిచ్చిన శేషయ్యపై ఎక్స్‌పోజ్‌యాక్ట్ కేసులు నమోదు చేశారు. ఖల్‌నాయక్‌కు లేబర్ అధికారులు సుమోటాగా నోటీసులు జారీ చేశారు. లేబర్ చట్టం కింద కేసు నమోదు చేసినట్టు కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ విద్యాసాగర్ తెలిపారు. నోటీసులను ఇంటికి అంటించామన్నారు.

బాణసంచా తయారీ కేంద్రంలో నిత్యం 15 మందికి పైగా బాల కార్మికులు పనిచేసేవారని స్థానికులు చెబుతున్నారు. ఆదివారం కావడంతో ఎవరూ పనికి రాకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పిందంటున్నారు. అక్కడ బాణసంచా తయారీ గోప్యంగా ఉంది. ఇక్కడ ఒత్తులు తయారీ చేసి ఎండ బెడుతున్నారని అందరూ భావించేవారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అధికారులు ప్రవర్తిస్తున్నారు. తాజా సంఘటనతో జిల్లా యంత్రాంగం మేలుకుంది. బాణసంచా కేంద్రాలపై పోలీసులు, ఫైర్ అధికారులు ఆరా తీస్తున్నారు.

కుడి ఎడమల దగా

▶ మొదటిపేజీ తరువాయి

దారుణంగా మోసం చేస్తున్నారు.

ఈఎస్‌ఐ, పీఎఫ్‌లూ చెల్లించడం లేదు

ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు తప్పనిసరిగా ఉద్యోగుల పేరిట ఈఎస్‌ఐ, పీఎఫ్‌ను జమ చేయాల్సి ఉంటుంది. వాటిని చెల్లించినట్లు రుజువు చూపిస్తేనే తదుపరి వేతనాల బిల్లులు అధికారులు మంజూరు చేయాలి. కానీ జిల్లాలో ఇవేవీ అమలు కావడంలేదు. లంచాలకు అలవాటుపడ్డ అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కడుపుమండి రోడ్డెక్కినా పట్టించుకోవడంలేదు.

పోస్టులూ అమ్ముకుంటున్నారా?

ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు పోస్టులు అమ్ముకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ, విద్య, విద్యుత్ తదితర శాఖల్లో ఉద్యోగం కావాలంటే లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. టీటీడీలాంటి ధార్మిక సంస్థలో అయితే మరింత ఎక్కువ సమర్పించుకోవాల్సిన దుస్థితి. భారీగా ముట్టజెప్పి ఉద్యోగాల్లో చేరిన వారికి ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు జీతాల విషయంలో మాత్రం షాక్‌లిస్తున్నాయి. గట్టిగా అడిగితే తీసేస్తారేమో అన్న భయంతో విధిలేని పరిస్థితుల్లో ఇచ్చిన మొత్తంతోనే సర్దుకోవాల్సి వస్తోంది.

ఫిర్యాదు చేస్తే చర్యలు

ఉద్యోగుల నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు జీతాలు తగ్గించి ఇస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. అలా వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. వారి సంస్థను రెన్యూవల్ చేయం. పోస్టులు అమ్ముకుంటున్నారన్న ఆరోపణల్లో నిజంలేదు.

–రమేష్‌రెడ్డి, ఉపాధి కల్పన అధికారి, చిత్తూరు

మద్యంపై దండయాత్ర



ఎక్సైజ్ ఎస్‌ఐకి వినతిపత్రం అందజేస్తున్న పెద్దమసీదు వాసులు

శ్రీకాళహస్తి : స్థానిక పెద్ద మసీదు వద్ద మద్యం షాపు ఏర్పాటుకు వ్యతిరేకంగా మహిళలు దండెత్తారు. ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న మహిళలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్‌ఐ కంటిపులి హరి అక్కడికి చేరుకుని ఎక్సైజ్ సీఐ లీలారాణి లేరని, ఆమె వచ్చిన తర్వాత చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పెద్ద మసీదు, దర్గా, కూరగాయల మార్కెట్, మీసేవ సెంటర్, మూడు సినిమా థియేటర్లు, పాలసొసైటీ ఉన్న ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయడం తగదని మహిళలు ఎస్‌ఐ దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఎస్‌ఐకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమసీదు ప్రాంతానికి చెందిన గోరా, మీర్జా, అన్వర తదితరులు పాల్గొన్నారు.

తండ్రే బిడ్డను వదిలించుకున్నాడు

- బిడ్డను అప్పగించాలని అమ్మమ్మ ఫిర్యాదు
- తండ్రి అరుళ్, నానమ్మ లక్ష్మిపై కేసు నమోదు



సీఐ వెంకటరవికి ఫిర్యాదు చేస్తున్న రోహిత్ అమ్మమ్మ సుమతి

సాక్షి, తిరుమల: ''ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. ఆ దంపతులకు ఓ మగబిడ్డ పుట్టాడు. కొన్నాళ్లకు అనారోగ్యంతో తల్లి మరణించింది. తండ్రికి బిడ్డ భారమయ్యాడు. కన్నప్రేమను మరచి ఉద్దేశ పూర్వకంగానే బిడ్డను వదిలించుకున్నాడు. ఫలితంగా ఆ తండ్రి కటకటాలు లెక్కించనున్నాడు''. ఆదివారం తిరుమలలో బాలుడిని వదిలేసి వెళ్లిన ఘటనకు సంబంధించి టూటౌన్ సీఐ వెంకటరవి సోమవారం వివరాలు వెల్లడించారు. తమిళనాడులోని తిరువత్తూరుకు చెందిన అరుళ్, అంబూరుకు చెందిన జయంతి 2014లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి 2015 ఆగస్టులో మగబిడ్డ రోహిత్ పుట్టాడు. తర్వాత తల్లి జయంతి అనారోగ్యంతో మరణించింది. దీంతో బిడ్డను అమ్మమ్మ సుమతి పెంచింది. ఇటీవల ఆమెకు కంటి ఆపరేషన్ జరగడంతో బిడ్డను తండ్రి అరుళ్‌కు అప్పగించింది. అయితే రోహిత్‌కు మూర్ఛవ్యాధి ఉండడంతో ఆ బిడ్డను వదిలించుకోవాలని తండ్రి, నానమ్మ లక్ష్మి నిర్ణయించుకున్నారు. దీంతో రోహిత్‌ను తిరుమల డీఎంబీరోడ్డు షెడ్డులో ఆదివారం వేకువజామున వదిలిపెట్టి వెళ్లారు. దీనిపై పత్రికలు, టీవీల్లో విస్తృతంగా వార్తలు రావడంతో రోహిత్ అమ్మమ్మ సుమతి బిడ్డను గుర్తించి సోమవారం తిరుమల పోలీసులకు బిడ్డ పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఫొటోలను చూపించింది. దీంతో తండ్రి అరుళ్, ఆయన తల్లి లక్ష్మిపై జువైనల్ యాక్ట్ ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. బిడ్డను అమ్మమ్మ సుమతికి అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.

10 మందికి పీఎం రిలీఫ్ ఫండ్



పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, తిరుపతి: తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న 10 మంది లబ్ధిదారులకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ.19.65 లక్షల ఆర్థిక సాయం మంజూరైట్లు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తెలిపారు. కురబలకోట మండలం మాదిరెడ్డి పల్లికి చెందిన బీ చంద్రశేఖర్ గుండె ఆపరేషన్ కోసం రూ.50 వేలు, తిరుపతి రూరల్ మండలం తిమ్మినాయుడు పాళ్యం గ్రామానికి చెందిన కె. స్వాతికి గుండె ఆపరేషన్ నిమిత్తం రూ.50 వేలు, పీలేరు పట్టణానికి చెందిన సుబ్రమణ్యం కుమార్తె డి. ధనశ్రీ కాంక్లియార్ ఇంప్లాంట్ సర్జరీ కోసం రూ.3 లక్షలు, పుంగనూరు పట్టణానికి చెందిన కిసాన్ రెడ్డి కుమారుడు మహిధర్ రెడ్డికి కాంక్లియార్ ఇంప్లాంట్ సర్జిరీ కోసం 3 లక్షలు, గుర్రంకొండ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ఎస్. నజీర్ అహమ్మద్‌కు రూ.30వేలు మంజూరైనట్లు ఎంపీ తెలిపారు. అదేవిధంగా కడప జిల్లా రాయచోటి బేతల కాలనీకి చెందిన ఎస్.అమరనాథ రెడ్డికి కాలేయం మార్పిడికోసం రూ.3లక్షలు, పెనగలూరు ధనుంజయరెడ్డి భార్య హేమలతకు కిడ్నీమార్పిడి ఆపరేషన్‌కు రూ.3లక్షలు, పుల్లంపేట సుబ్రమణ్యం రెడ్డి కుమారుడు వై.ధనూష్‌కుమార్‌రెడ్డికి కాంక్లియార్ ఇంప్లాంట్ ఆపరేషన్ కోసం రూ.2.8 లక్షలు, యర్రావారిపాళ్యం మండలం యలమంద గ్రామానికి చెందిన మల్లిరెడ్డి కుమారుడు రాజేష్‌కుమార్‌రెడ్డికి రూ.50వేలు, తంబళ్లపల్లెకి చెందిన పవన్‌కుమార్‌రెడ్డికి ప్లాస్టిక్ ఎనీమియా ఆపరేషన్‌కోసం రూ. 3 లక్షలు మంజూరైనట్లు ఎంపీ మిథున్‌రెడ్డి తెలిపారు.

వసూల్ రాజాలు

తెలుగునాడు విద్యార్థి విభాగంలో పనిచేస్తున్న కొందరు చోటా నాయకుల వసూళ్ల పర్వం శృతిమించుతోంది. ముఖ్యనేత బంధువులమంటూ వీరు అవినీతి సామ్రాజ్యాన్ని అంతకంతకూ విస్తరిస్తున్నారనే ఆరోపణలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.

సాక్షి, తిరుపతి: తెలుగుదేశం పార్టీలో వసూల్ రాజాలు అధి కమయ్యారు. ముఖ్యంగా తెలుగునాడు విద్యార్థి విభాగంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు నాయకుల దందాలకు అడ్డూ అదుపులేకుండా పోయింది. ప్రభుత్వ పెద్ద తనకు బంధువని చెప్పుకుంటూ ఈ నాయకులు కోట్లకు పడగలెత్తారు. యూనివర్సిటీ, ప్రభుత్వ ఉద్యోగాలు.. పదవులు.. పనులు ఇప్పిస్తాంటూ దందాలు చేశారు.

ఉద్యోగాలు.. పదవులే పెట్టుబడి..

యూనివర్సిటీలో విద్యార్థి విభాగంలో ఉన్న సమయంలోనే సదరు చోటా నేతలు మాస్‌కాపీయింగ్‌లో పట్టుబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని 23 మంది నుంచి డబ్బులు వసూలు చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే వసూలైన ఆ డబ్బుల పంపకాల్లో యూనివర్సిటీ అధికారికి, ఇతని మధ్య విభేదాలు వచ్చినట్లు తెలిసింది. అప్పటి వరకు యూనివర్సిటీకే పరిమితమైన అతని దందా అమరావతికి వరకు విస్తరించటం ప్రారంభించారు. నారావారిపల్లెలో ఒక వ్యక్తి, ఇతను, సహచరుడు ముగ్గురూ ఏకమై ఉద్యోగాల కోసం ఎదురుచూసేవారిని గుర్తించడం... వారితో మాటలు కలపడం, సీఎం, మంత్రి లోకేష్‌బాబుతో చెప్పించి ఉద్యోగం వచ్చేలా చేస్తామని నమ్మిస్తారు. అందుకు కొంత ఖర్చు అవుతుందని చెప్పి వారి నుంచి లక్షల రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. అదే విధంగా పార్టీలో పదవులు, కాంట్రాక్ట్ పనులు ఇప్పిస్తామంటూ దందాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. కొందరికి సీఎం, మంత్రుల అపాయింట్‌మెంట్ ఇప్పించటం కూడా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంత పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నా... వీరు ప్రస్తుతం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాకు ఎవరైనా ముఖ్యులు వచ్చినప్పుడు మాత్రం హడావుడి చేయటం, ఫొటోల్లో ముందుండడం చేసి చురుకైనా విద్యార్థి నాయకులుగా చెప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. నారావారిపల్లెలో పార్టీని, సీఎంను నమ్ముకుని ఉన్న బంధువులు, స్నేహితులకు దక్కని హోదా, డబ్బు నిన్నమొన్న వచ్చిన వీరికి ఎలా సాధ్యమైందని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లాలో మితిమీరిన వీరి దందాపై సీఎం, మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు చేయడానికి కొందరు నాయకులు సిద్ధమవుతుండడం గమనార్హం.

సహచరుడితో కలసి..

తెలుగునాడు విద్యార్థి విభాగంలో యూనివర్సిటీ వరకే పరిమితమైన ఓ వ్యక్తి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు తన పలుకుబడిని విస్తరించుకున్నాడు. టీడీపీలో తన సామాజిక వర్గానికి ఉన్న ప్రాధాన్యతను ఉపయోగించుకుని యూనివర్సిటీ నుంచి అమరావతి వరకు తన దందా సామ్రాజ్యాన్ని విస్తరించడంపై సొంత పార్టీ నాయకులే ముక్కున వేలేసుకుంటున్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌బాబు, వారి బంధువుల పేర్లను వినియోగించుకుని చక్రం తిప్పుతుండడంతో జిల్లాలో నాయకులు నోరెత్త లేని పరిస్థితి. యూనివర్సిటీకే పరిమితమైన అతను మెల్లగా పార్టీలో కీలక పదవి దక్కించుకున్నాడు. ప్రస్తుతం అతని సొంతూరులో అతిపెద్ద భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిసింది. అదే విధంగా తిరుపతి నగరంలో డూప్లెక్స్ బంగళాతో పాటు లక్షల రూపాయలు విలువచేసే కార్లు కూడా ఉన్నట్లు పార్టీ శ్రేణులు వెల్లడించారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. రాష్ట్ర రాజధాని అమరావతిలోనూ కొంత భూమిని దక్కించుకుని అందులోనూ పెద్ద భవనం నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అతనితో పాటు తెలుగునాడు విద్యార్థి విభాగంలో పనిచేసే మరొకరు దందాలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

పాపం పసివాళ్లు

- బాలకార్మికులను ప్రోత్సహిస్తున్న యజమానులు
- కన్నెత్తి చూడని అధికారులు



హోటళ్లు, కార్ఖానాలు, మెకానిక్ షెడ్డులు, బాణసంచా పరిశ్రమలు ఇలా ఒకటేమిటి... అన్నింటిలోనూ బాల కార్మికులు. పేదరికం వెంటాడుతుంటే అమూల్యమైన బాల్యం బుగ్గి పాలవుతోంది. ఉత్సాహంగా బడిబాట పట్టాల్సిన బాలలు పరిశ్రమల్లో శక్తికి మించిన పనులు చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా తిరుపతి–రేణిగుంట మార్గంలోని పద్మావతినగర్‌లో బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు ధాటికి ఇద్దరు బాల కార్మికులు దుర్మరణం పాలయ్యారు. చదువుకోవాలిన్న వయసులో గొడ్డు చాకిరీ చేస్తున్న చిన్నారులను కాపాడేవారేరి? బాలకార్మిక వ్యవస్థ పసిమొగ్గలను చిదిమేస్తుంటే అధికార యంత్రాంగం పట్టించుకునేదెన్నడో?

తిరుపతి క్రైం: అన్నీ తెలిసిన పెద్దలే చిన్నారుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. పుస్తకాలు పట్టాల్సిన సున్నితమైన చేతులు రాటుదేలుతున్నాయి. ఇంట్లో పరిస్థితుల ప్రభావం, ఆర్థిక సమస్యలు, తల్లిదండ్రుల మధ్య ఏర్పడిన మనస్పర్థలు ఇలా ఏదో ఒక విషయం చిన్నారులను విద్యకు దూరం చేస్తున్నాయి. ఫలితంగా చదువుకోవాల్సిన వయసులో శక్తికి మించిన భారం మోస్తున్నారు. కొంతమంది బాలలు చెత్త కాగితాలు ఏరుకుని జీవనం సాగిస్తున్నారు. మరి కొంత మంది ఇటుక బట్టీల్లో, భవన నిర్మాణాల్లో, ఆటోమొబైల్ రంగంలో, హోటళ్లలో... ప్రతి చోటా బాలకార్మికులు కన్పిస్తున్నారు. అయినా అధికారులు కన్నెత్తి చూడడం లేదు.

ఇదీ చట్టం

- 14 ఏళ్లలోపు చిన్నారులతో పనిచేయించడం నేరం. బాలలతో పని చేయించిన వారు శిక్షార్హులు.
- సహాయ కార్మికశాఖ అధికారులు తనిఖీ చేసే సమయంలో బాల కార్మికులతో పని చేయిస్తున్నట్లు గుర్తిస్తే యాజమాన్యానికి జరిమానా, జైలుశిక్ష విధిస్తారు.
- కార్మిక అధికారుల తనిఖీల్లో బాల కార్మికులు ఉన్నట్లు గుర్తిస్తే వారిని శిక్షిస్తారు. అంతేకాకుండా కనీస వేతనం చట్టప్రకారం 294 రూపాయలు చెల్లించారా లేదా? అని పరిశీలిస్తారు. ఇచ్చిన మొత్తం కనీస వేతనంతో సరిపోకపోతే ఆ బకాయి యజమాని నుంచి వసూలు చేసి బాల కార్మికుడికి ఇప్పిస్తారు.
- వెల్డింగ్, భవన నిర్మాణ రంగం, ఆటోమొబైల్ రంగం, రసాయనాలు, రెస్టారెంట్లు, సంబంధిత వాటిలో పనిచేయించిన వారిపై సెక్షన్ 3 కింద కేసు నమోదు చేస్తారు. ఈ కేసులో 10 వేలు జరిమానా, 3 నెలలు జైలుశిక్ష పడుతుంది.
- కిరాణా, ఫ్యాన్సీ సంస్థల్లో పనిచేయించిన వారికి సెక్షన్–20 ప్రకారం కేసు నమోదు చేస్తారు. దీనిలో యజమానికి జరిమానా విధిస్తారు.
- బాల కార్మికులతో పనిచేయించుకున్న యజమాని ఆ బాల కార్మికుడిని పాఠశాలలో చేర్పించి సదరు పాఠశాల ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని కార్మికశాఖ కార్యాలయంలో సమర్పించాలి.
- భవన నిర్మాణ రంగంలో పనిచేస్తే భవన యజమానిపై సెక్షన్–3 కింద కేసు నమోదు చేసే అవకాశం ఉంది.
- ప్రభుత్వం 5–14 సంవత్సరాల్లోపు చిన్నారులకు నిర్బంధ ప్రాథమిక విద్య అమలు చేస్తుంది. ఒకవేళ వారు బయట ఉన్నట్లు గుర్తిస్తే వారి వయసు ఆధారంగా పాఠశాలలో చేర్పిస్తారు.
- చిన్నారులు బాలకార్మికులుగా మారకుండా ఉండాలనే ఉద్దేశంతోనే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులు చదువుకునేలా ప్రోత్సహిస్తున్నారు.
- పిల్లలకు జీవిత బీమా పథకం అమలు చేస్తున్నారు. ఒక విద్యార్థి నుంచి 5 రూపాయలను వసూలు చేసి బీమా చేస్తున్నారు. ఈ పథకంలో చేరిన వారికి ఏదైనా వైద్యసహాయం కోసం బీమా క్లెయిం చేస్తారు. ఈ విధంగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10–50వేల వరకు వస్తుంది.

దొరికితే జరిమానా

తక్కువ వేతనానికి వస్తున్నారని బాలలను పనిలో పెట్టుకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదు. ఇలాంటి వారిపై కార్మికశాఖ కేసులు నమోదు చేసి, పెద్ద ఎత్తున జరిమానాలు విధిస్తుంది.

తనిఖీలు చేస్తున్నాం

రెగ్యులర్‌గా మా పరిధిలోని షాపుల వద్ద , ఇటుక బట్టీలు, పరిశ్రమల వద్ద నిత్యం తనిఖీలు నిర్వహిస్తూనే ఉన్నాం. 14 ఏళ్లలోపు పిల్లలతో పనిచేస్తే యజమానులను బాధ్యులను చేస్తూ కేసులు నమోదు చేస్తున్నాం. 14 సంవత్సరాలు దాటిన వారి వేతనంలో ఉన్న తేడాలను గుర్తించి, యజమానుల నుంచి సంబంధిత బాలకార్మికుడి అకౌంట్‌కు డిపాజిట్ చేస్తాం. ఎక్కడైనా బాల కార్మికులు కన్పిస్తే సమాచారం ఇవ్వండి. **– విద్యాసాగర్, డిప్యూటీ లేబర్ కమిషనర్**

కొడుకా... వెళ్లిపోయావా?

- టపాకాయల పేలుడులో మృతులకు పూర్తయిన పోస్ట్‌మార్టం
- ఆస్పత్రి వద్ద కన్నీటి సంద్రమైన మృతుల కుటుంబ సభ్యులు
- ప్రమాదానికి కారణమైన వారిని వదిలే ప్రసక్తే లేదు: కలెక్టర్ ప్రద్యుమ్న



'హాస్టల్లో చేర్పిస్తే బడికెళ్లి చదువుకుంటానన్నావే... ఇలా ఒంటరిని చేసి వెళ్లిపోతావని అనుకోలేదురా కొడుకా... ఓ కొడుకా' అంటూ ఆ తల్లి ఆర్తనాదాలతో ఆస్పత్రి ఆవరణ హృదయ విదారకంగా మారింది. సరదాగా స్నేహితులతో కలసి వెళ్లి మృత్యువు పాలవడంతో ఆ తల్లి తల్లడిల్లిపోయింది. కళ్ల ముందు నిర్జీవంగా ఉన్న కొడుకు దేహాన్ని చూసిన ఆ తల్లిదండ్రులు తట్టుకోలేక పోయారు. ఎవరి కోసం బతకాలిరా దేవుడా అంటూ ఆ తల్లి గుండెలవిసేలా రోదించింది.



మంజునాథ్(ఫైల్)

తిరుపతి మెడికల్: తిరుపతి–రేణిగుంట మార్గంలోని పద్మావతి ఫ్లోర్ మిల్స్ సమీపంలోని పద్మావతినగర్‌లో టపాకాయల గోదాములో ఆదివారం రాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగి, పేలుడు సంభవించింది. అందులో ఉన్న మణికంఠ, మంజునాథ్ అక్కడికక్కడే మృతి చెందగా, ధనలక్ష్మి అనే మహిళ తీవ్ర గాయాలపాలైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మృతులకు సోమవారం ఎస్వీ మెడికల్ కళాశాలలో వైద్యులు పోస్ట్‌మార్టం నిర్వహించి, బాధితులకు అప్పగించారు. మంజునాథ్ మృతదేహాన్ని అతని తల్లిదండ్రులు వల్లెమ్మ, శివయ్యలకు అప్పగించారు. మణికంఠ మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఆర్థికంగా ఆదుకుంటాం

టపాకాయల గోదాములో జరిగిన పేలుడులో ఇద్దరు చిన్న పిల్లలు మృతి చెందడం బాధాకరమని జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. ఎస్వీ యూనివర్సిటీ క్రీడామైదానంలో ఆగస్టు 15న నిర్వహించే వేడుకల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. పేలుడు ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే గోదాము నిర్వహిస్తున్న ఖల్‌నాయక్‌పై నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలు నిల్వ చేయడం, బాల కార్మికులతో పనిచేయించడం తదితర రెండు కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. వర్క్‌మెన్ యాక్ట్ ప్రకారం ఘటనకు బాధ్యులైన వారి నుంచి మృతుల కుటుంబాలకు రూ.9 లక్షల వరకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి కూడా ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

వాహనాలు సహా ఎర్రచందనం స్వాధీనం

- పేరుమోసిన స్మగ్లర్ నాసిర్ హుస్సేన్‌తో పాటు ఏడుగురి అరెస్టు

భాకరాపేట: వాహనాలు సహా ఎర్రచందనం స్వాధీనం చేసుకుని ఏడుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు పీలేరు రూరల్ సీఐ మహేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం భాకరాపేటలోని పీలేరు రూరల్ సీఐ కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యాలయానికి అందిన సమాచారం మేరకు భాకరాపేట ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. సోమవారం తెల్లవారుజామున దేవరకొండ–భాకరాపేట రహదారి మార్గంలోని తుమ్మచేనుపల్లె రహదారి మార్గంలో మాటు వేశారన్నారు. ద్విచక్రవాహనాలను అనుమానం వచ్చి రోడ్డుపై ఆపామన్నారు. వెను వెంటనే వచ్చిన మారుతీ కారును ఆపి తనిఖీ చేయగా అందులో 97 కేజీలు బరువున్న 6 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వాహనాలు సహా ఎర్రచందనం రూ.11 లక్షలు చేస్తుందన్నారు.


పట్టుబడ్డ స్మగ్లర్లు

రెండేళ్లుగా ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న జాతీయ స్థాయి స్మగ్లర్ బెంగళూరు రూరల్, కటికనహళ్లికి చెందిన నాసిర్‌హుస్సేన్(38), అతనికి సహాయకుడిగా పని చేస్తున్న బెంగళూరులోని ఆర్‌టీ నగర్‌కు చెందిన సయ్యద్‌ఖాజా(32), ఎర్రావారిపాళెం మండలం కుమ్మరపల్లెకాలనీకి చెందిన చాంద్‌బాషా(46), సోమల మండలానికి చెందిన పత్రపల్లి కొత్తూరుకు చెందిన పరికింటి మునిరాజ(35), అదే గ్రామానికి చెందిన పి.ఎర్రబ్బ(23), బాదూరు చంద్ర(19), నంజంపేట చర్చివీధికి చెందిన షేక్ సక్కూర్(24)ను అదుపులోకి తీసుకుని అరెస్టు చూపుతున్నట్లు తెలిపారు.

భవిష్యం

మేషం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలు గందరగోళంగా ఉంటాయి.

వృషభం: పలుకుబడి పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తు, వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.



మిథునం: మిత్రులతో సఖ్యత. విందువినోదాలు. ఆలయాలు సందర్శిస్తారు. పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ పెరుగుతుంది. పనుల్లో ఆటంకాలు. అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

సింహం: మిత్రులతో విభేదాలు. ఆరోగ్య భంగం. పనులు వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి లాభాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో పురోగతి.

తుల: రుణాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. బంధువర్గంతో విభేదాలు. ఆలోచనలు కలసిరావు. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనసౌఖ్యం. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మిత్రులతో అకారణంగా విరోధాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

మకరం: పరిచయాలు పెరుగుతాయి. ఆశయాలు నెరవేరతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

కుంభం: ఉద్యోగయోగం. కీలక నిర్ణయాలు. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దైవదర్శనాలు. రుణఒత్తిడులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

మీనం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

– సింహంభట్ల సుబ్బారావు

ఔట్‌సోర్సింగ్ టీచర్ పోస్టులకు డెమో క్లాసులు

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లావ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఔట్‌సోర్సింగ్ టీచర్ పోస్టులకు సోమవారం డెమో క్లాసులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కొంగారెడ్డిపల్లె వద్ద ఉన్న సంజయ్‌గాంధీ నగర్‌లోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో సబ్జెక్టుల వారీగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిపుణుల సమక్షంలో డెమో క్లాసులను జరిపారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి శ్రీనివాస్ తరగతులను పర్యవేక్షించారు. పోస్టులకు దరఖాస్తు చేసుకున్న 300 మంది పాల్గొన్నట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఎంపికైన వారి వివరాలను రెండు రోజుల్లో అభ్యర్థుల నంబర్లకు మెసెజ్ ద్వారా పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



సర్టిఫికెట్ల పరిశీలనను పర్యవేక్షిస్తున్న శ్రీనివాస్

4 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

చిత్తూరు (అర్బన్): జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు ఎంపిక చేసిన వారి జాబితాను www.chittoor.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయగౌరి తెలిపారు. జాబితాలోని అభ్యర్థులు ఈనెల 4వ తేదీ ఉదయం 11 గంటలకు డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో హాజరుకావాలని కోరారు. ఆరోజున సర్టిఫికెట్లు పరిశీలించి, మెరిట్, రోస్టర్ పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

119 మందికి నియామకపత్రాలు

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లా సర్వశిక్షా అభియాన్ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులకు నిర్వహించిన పరీక్షల్లో ఎంపికైన 119 మందికి ఆ శాఖ పీఓ శామ్యూల్ సోమవారం నియామకపత్రాలను అందజేశారు. జిల్లావ్యాప్తంగా 134 పోస్టులు ఖాళీలుండగా, అందులో 119 భర్తీ అయ్యాయని, మిగిలినవాటికి తగిన అభ్యర్థులు దొరక్కపోవడంతో ఖాళీగా ఉంచినట్లు ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంపికైన అభ్యర్థుల్లో గతంలో పనితీరు సరిగా లేక తొలగించిన వారు 59 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు.

వరదయ్యపాళెం మండలంలో 3న వైద్యశిబిరం

తిరుపతి మెడికల్: వరదయ్యపాళెం మండలంలోని కువాకొళ్లి గ్రామంలో ఈనెల 3వ తేదీన ఎన్‌టీఆర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు స్విమ్స్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ బీసీఎం ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన అభివృద్ధి శాఖ, స్విమ్స్ ఆసుపత్రి సంయుక్తంగా ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే 17వ తేదీన పాకాల మండలం మొగరాల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా తెలుపు రంగు కార్డు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేటి నుంచి పెరిగిన పాల ధరల అమలు

శ్రీకాళహస్తి టౌన్: పట్టణంలోని ది కాళహస్తి కోఆపరేటివ్ పాల సరఫరా సంఘం ఆధ్వర్యంలో తయారు చేస్తున్న పాల ఉత్పత్తుల ధరలను పెంచుతున్నట్లు పాలకవర్గ అధ్యక్షుడు ఆర్.మునిరాజానాయుడు తెలిపారు. పట్టణంలోని కార్యాలయంలో సోమవారం పాలకవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ జీఎస్‌టీ కారణంగా ఉప ఉత్పత్తులపై టాక్స్ పెరిగినందున ఆగస్ట్ ఒకటి నుంచి అన్ని ఉత్పత్తుల ధరలు పెంచుతున్నట్లు వివరించారు. 50 ఎం.ఎల్ ఐస్‌క్రీమ్ రూ.6 నుంచి రూ.7కు,100 ఎం.ఎల్ రూ.12 నుంచి 15కు,700 ఎం.ఎల్ రూ.100 నుంచి రూ.120, కోన్ ఐస్‌క్రీమ్ రూ.20 నుంచి 25, కోవా 1కేజీ రూ.250 నుంచి 280, బాసంతి 100 ఎం.ఎల్ రూ.20 నుంచి 25, బాదం పాలు 250 ఎం.ఎల్ రూ.20 నుంచి 25కు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు 'ఫోన్ యువర్ జీఎం'

తిరుపతి అర్బన్: జిల్లాలోని బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫోన్‌ద్వారా సంస్థ జీఎంకు ఫిర్యాదు చేసేందుకు మంగళవారం ఉదయం 10.45 నుంచి 11:45 గంటల వరకు 'ఫోన్ యువర్ జీఎం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆపరేషనల్ ఎస్‌డీఈ కృష్ణయ్య తెలిపారు. ఇందులో బీఎస్‌ఎన్‌ఎల్ ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, జీఎస్‌ఎం (మొబైల్), 3జీసేవలపై ఎలాంటి ఇబ్బందులున్నా ఫోన్ ద్వారా నేరుగా జీఎంకు ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఉందన్నారు. వినియోగదారులు 0877–2254466కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

నేడు 'మార్షల్‌ఆర్ట్స్' ప్రారంభం

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం మార్షల్‌ఆర్ట్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సర్వశిక్షా అభియాన్ ఇన్‌చార్జి పీఓ శామ్యూల్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తారని చెప్పారు. జిల్లా కేంద్రంలోని కణ్ణన్ ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఇందుకోసం వెయ్యిమంది విద్యార్థులతో కసరత్తు చేపట్టామని పేర్కొన్నారు. 6 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికల ఆత్మరక్షణ కోసం కలెక్టర్ ఈ ఏడాది ప్రత్యేకంగా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. అలాగే పాఠశాలల్లో 102 శిక్షకులను నియమించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. బాలికల్లో మానసిక స్థైర్యం నింపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

విమాన ప్రయాణ వేళలు(మంగళవారం)

హైదరాబాద్– తిరుపతి	స్పైస్‌జెట్	ఉ॥ 8.10గంటలకు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉ॥ 8.30గంటలకు
హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	ఉ॥ 9.00గంటలు
తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	ఉ॥ 9.25గంటలు
హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	ఉ॥ 10.45గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉ॥ 11.10గంటలు
విశాఖపట్నం–తిరుపతి	ఎయిర్ ఇండియా	ఉ॥ 11.00గంటలు
తిరుపతి–విశాఖపట్నం	ఎయిర్ ఇండియా	ఉ॥ 11.20గంటలు
హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	మ॥ 12.,20గంటలు
తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	మ॥ 12.45గంటలు
హైదరాబాద్–తిరుపతి	ఎయిర్ ఇండియా	మ॥ 13.45గంటలు
తిరుపతి–హైదరాబాద్	ఎయిర్ ఇండియా	మ॥ 14.20గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	మ॥ 13.55గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	మ॥ 14.15గంటలు
హైదరాబాద్–తిరుపతి	ఎయిర్‌కోస్తా	మ॥ 15.35గంటలు
తిరుపతి–హైదరాబాద్	ఎయిర్‌కోస్తా	సా॥ 16.00గంటలు
హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	సా॥ 18.55గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి॥ 19.15గంటలు
హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	రాత్రి॥ 20.20గంటలు
తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	రాత్రి॥ 20.45గంటలు
హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	రాత్రి॥ 20.05 గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి॥ 20.25గంటలు

తిరుపతి బులియన్

బంగారం	
24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 29,640
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,735
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 39,503
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 41.50

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం వేచి ఉండే భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

ఆర్జిత సేవల వివరాలు:

సహస్ర దీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

చికెన్ (సుగుణ)

కిలో, రూ.ల్లో

ఫాంగేట్	రిటైల్	డ్రస్డ్	స్కిన్‌లెస్
85	95	135	150

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 328.00
చెన్నై	
కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 335.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. పశ్చిమ రాజస్థాన్, కచ్, ఉత్తర కర్ణాటక మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

347.62/226.10°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	31.0	27.8
కోల్‌కతా	34.2	27.2
బెంగళూరు	30.5	22.0
ముంబై	30.6	24.9
చెన్నై	35.8	27.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
గుంటూరు	37.2/26.0	ఏలూరు	34.6/25.2
కడప	37.2/25.0	రాజమండ్రి	34.6/25.2
ఒంగోలు	37.1/26.4	తాడేపల్లిగూడెం	34.6/25.2
ఖమ్మం	36.8/23.0	హైదరాబాద్	34.6/24.4
నల్లగొండ	36.4/27.0	రంగారెడ్డి	34.6/24.4
విజయవాడ	36.4/27.0	చిత్తూరు	34.6/24.1
అనంతపురం	36.0/25.2	తిరుపతి	34.6/24.1
కరీంనగర్	35.8/25.6	మహబూబ్‌నగర్	34.5/24.5
కాకినాడ	35.5/26.5	నెల్లూరు	34.0/26.0
కర్నూలు	35.1/25.7	ఆదిలాబాద్	33.8/23.0
శ్రీకాకుళం	35.1/25.5	నిజామాబాద్	33.5/24.9
విజయనగరం	35.1/25.5	మెదక్	33.5/22.6
వరంగల్	34.6/26.0	విశాఖపట్నం	33.0/25.2


బుల్లితెర

సాక్షి TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్‌స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.12.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పృథ్వీనారాయణ
ఉ.09.30 కె.డి. నం.1
మ.12.00 శ్రీరామచంద్రులు
మ.03.00 ఆయుధం
సా.06.00 ఘరానా మొగుడు
రా.09.00 ఆటోనగర్ సూర్య




హెచ్‌బీవో
మ.11.40 గ్రీస్
మ.01.39 కుంగ్‌ఫూ పాండా
మ.03.15 షావోలిన్ సాకర్
సా.05.00 జాస్ 2
రా.09.00 బ్యాట్‌మ్యాన్ వర్సస్ సూపర్‌మ్యాన్




మా మూవీస్
ఉ.09.00 చంద్రలేఖ
మ.12.00 ధైర్యం
మ.03.00 కేరింత
సా.06.00 సూర్యవర్సస్ సూర్య
రా.09.00 143 ఐ మిస్ యు



స్టార్ గోల్డ్
ఉ.10.20 సనమ్ రే
మ.01.00 బాడీగార్డ్
మ.03.50 బడేమియా ఛోటేమియా
సా.06.55 మార్ మిటేంగే
రా.09.50 బజ్‌రంగీ భాయ్‌జాన్



స్టార్ మూవీస్
మ.01.06 ద లయన్ కింగ్
మ.02.53 ద ఇన్‌క్రెడిబుల్స్
రా.07.08 బాబిలోన్ ఎ.డి.
రా.09.00 బేబీస్ డేఔట్
రా.11.04 కమెండో



జీ సినిమా
మ.12.10 హమారా దిల్ ఆప్‌కే పాస్ హై
మ.03.12 యమ్‌లోక్
సా.06.00 మైదాన్ ఇ జంగ్
రా.09.00 ఎన్‌కౌంటర్ శంకర్



భాగహారం.. చాలా ఘోరం

- పాఠ్యాంశాలనూ చదవలేకపోతున్న విద్యార్థులు
- తీసివేతలు, భాగహారాలు నిల్
- సర్వేల్లో బట్టబయలైన నిజాలు

నియోజకవర్గంలోని
ప్రాథమిక పాఠశాలలు –120
ప్రాథమికోన్నత పాఠశాలలు –17
ఉన్నత పాఠశాలలు –17
చదువుతున్న విద్యార్థులు –8,511 మంది విద్యార్థులు
కనీస విద్యాప్రమాణాలు లేనివారు –50శాతం మందికి పైగానే



చిత్తూరులోని ఓ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు

చిత్తూరు ఎడ్యుకేషన్: నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్య మిథ్యగా మారుతోంది. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తేనే.. ఉన్నత విద్యకు మార్గం సుగుమం అవుతుంది. అలాంటి విద్య నీరుగారుతుండడంతో చాలా మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేకపోతున్నారు. పై తరగతులలో నిర్వహించే పబ్లిక్ పరీక్షలలో మార్కులు సాధించలేక ఫెయిల్ అవుతున్నారు. చిత్తూరు నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలలల్లో 50శాతం మంది విద్యార్థులు తీసివేతలు, భాగహారాలు, కింది తరగతుల పాఠ్యపుస్తకాలను చదవలేకపోతున్నారని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. దీంతో ప్రాథమిక స్థాయి పాఠశాలల డొల్లతనం బయటపడుతోందని విద్యావేత్తలు అంటున్నారు.

ప్రథమ సంస్థ సర్వే ఇలా..

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రథమ స్వచ్ఛంద సంస్థ ఏటా దేశవ్యాప్తంగా విద్యావిషయక సర్వే నిర్వహిస్తున్నారు. ఆ సర్వేలో ఎంపిక చేసుకున్న పాఠశాలల్లో అన్ని కోణాల్లో వివిధ అంశాలపై సర్వే చేస్తారు. ఆరు అంశాలను పరిగణలోకి తీసుకుని సర్వే నిర్వహిస్తారు. మొదటిది ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య, బడిబయట ఉన్నవారు, ఒకటో తరగతి పుస్తకాన్ని చదవడం వచ్చిన వారు, గణితంలో తీసివేతలు, 2వ తరగతిలో తెలుగు పుస్తకం, చదవడం వచ్చినవారు, భాగహారాలు చేయగలిగిన వారి శాతాన్ని జిల్లాల వారీగా నమోదు చేశారు.

గతంలోనూ..

గతంలో పలు సర్వేల్లోనూ పాఠశాల విద్యలోని డొల్లతనం బయటపడింది. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 71.53 శాతం అక్షరాస్యత నమోదైంది. ఇక చిత్తూరు నియోజకవర్గంలో పేదరికం, మధ్యతరగతి, రైతుల కుటుంబాలలో జన్మించిన పిల్లలే అధికశాతం ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్నారు. కొంతమంది రైతులు సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల జీవనాధారం కోసం తమతోపాటు పిల్లల్ని తీసుకుని సరిహద్దు రాష్ట్రాలకు ఏటా వలస వెళ్తున్నారు. అలాగే ప్రభుత్వం ఏటా రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం వల్ల చాలా మంది విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారని సర్వేలో స్పష్టమైంది. వీటిని నివారించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంపై విద్యాశాఖాధికారులు దృష్టి పెట్టకపోవడమే ఈ పరిస్థితికి కారణంగా తెలుస్తోంది.

తీసుకోవాల్సిన చర్యలు

- ప్రాథమిక పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాల్సి ఉంటుంది. మండల విద్యాశాఖాధికారులకు పని ఒత్తిడి తగ్గించి రోజూ ప్రాథమిక పాఠశాలలపై దృష్టి పెట్టి పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలి.
- పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులకు(ఎస్‌ఎంసీ కమిటీ) శిక్షణ ఇచ్చి వారి విధులను తెలియజేయాలి. పాఠశాల విద్య ప్రగతిలో వారిని భాగస్వామ్యులను చేసేలా చూడాలి.
- ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉంటున్న విద్యార్థుల సంఖ్యను బట్టి టీచర్లను నియమించాలి.
- విద్యాసంవత్సరం మధ్యలో బదిలీలు, రేషనలైజేషన్, శిక్షణ కార్యక్రమాలు చేపట్టకుండా వేసవి సెలవులలోనే పూర్తి చేయాలి.
- టీచర్లను బోధనేతర విధుల నుంచి తొలగించి సీఆర్పీ వ్యవస్థను బలోపేతం చేయాలి.
- నిరంతర సమగ్ర మూల్యాంకన (సీసీఈ) విధానం విద్యాసంవత్సరం మధ్యలో కాకుండా ఆరంభానికి ముందే టీచర్లకు శిక్షణ పూర్తి చేయాలి.

నేడు విద్యుత్ అంతరాయం ఉండే ప్రాంతాలు

చిత్తూరు కార్పొరేషన్: నగరంలోని పలమనేరు రోడ్డులో నూతనంగా నిర్మించనున్న సబ్ స్టేషన్ లైన్స్ ఏర్పాటు కోసం మంగళవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ మునిచంద్ర తెలిపారు. దర్గా సర్కిల్, పలమనేరు రోడ్డు, వన్ డిపో రోడ్డు ప్రాంతాల్లోని వినియోగదారులు ఈవిషయాన్ని గమనించాలని కోరారు.

నేటి నుంచి పింఛన్ల పంపిణీ

చిత్తూరు రూరల్: మండలంలో సామాజిక పింఛన్లను మంగళవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసన్ తెలిపారు. ఎప్పటిలాగే పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పింఛన్లు ఇవ్వనున్నామని తెలిపారు. లబ్ధిదారులు వారికి అందుబాటులో ఉండి 5రోజులలోపు పింఛన్లను పొందాలని పేర్కొన్నారు.

డీటీ రాజేంద్రన్ సేవలు ప్రశంసనీయం



రాజేంద్రన్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

గుడిపాల: మండల పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ రాజేంద్రన్ సేవలు ప్రశంసనీయమని గుడిపాల తహసీల్దార్ బెన్నురాజ్ పేర్కొన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో రాజేంద్రన్ పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం జరిగింది. డీటీ కుప్పుస్వామి, వీఆర్‌ఓలు, డీలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇకపై రంగురంగుల గుడ్లు



- ప్రభుత్వ బడుల్లో నేటి నుంచి అమలు
- 10 వేల మందికి లబ్ధి

చిత్తూరు రూరల్: ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు చేపట్టిన మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం మార్పులు చేపట్టింది. విద్యార్థుల్లో పోషకాహార లోపాలను అధికమించడానికి భోజనంతో పాటు గుడ్లు ఇస్తోంది. గతంలో వారానికి రెండు గుడ్లు మాత్రమే ఇచ్చేవారు. ఈ విద్యాసంవత్సరం నుంచి వారానికి మూడుగుడ్లు వడ్డించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. గతంలో ఏజెన్సీ నిర్వాహకులే గుడ్లను సమకూర్చేవారు. ఇక నుంచి విద్యాశాఖ అధికారులు సరఫరా చేస్తారు. చిత్తూరు నగర, మండల పరిధిలో 135 పాఠశాలలు ఉన్నాయి. వీటి కింద 10 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వారికి వారానికి మూడు గుడ్ల చొప్పున 30,000 గుడ్లు పాఠశాలకు సరఫరా చేయాల్సి ఉంది.

నేటి నుంచి అమలు..

ఆగస్టు 1వ తేదీ నుంచి వారానికి మూడు గుడ్లు ఇవ్వనున్నారు. ఈ మేరకు మండల శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. 1వ తేదీ నుంచి 5 వతరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.6.18, 6 నుంచి 10వ తరగతి వరకు రూ. 7.35లను ప్రభుత్వం అందిస్తుంది.

అక్రమాలకు అడ్డుకట్ట..

- గుడ్లపై ఎం.డి.ఎం. ఏపీ అనే స్టాంపు ఉంటుంది.
- పాఠశాలకు మొదటివారం పసుపు, రెండోవారం ఆకుపచ్చ, మూడో వారం నీలం, నాల్గోవారం ఎరుపు, ఐదవ వారం గోధుమ రంగు గుడ్లు సరఫరా చేస్తారు.
- ఈ పద్ధతిలో భోజన నిర్వాహకులకు భారం తగ్గుతుంది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి వీలుంటుందని ఈ విధానాన్ని తీసుకొచ్చారని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.
- పాఠశాలకు హాజరైన ప్రతి విద్యార్థికి గుడ్లు అందుతాయి.
- గుడ్ల నిల్వ తదితర వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలి.
- నెలాఖరులో నిల్వలను అనుసరించి విద్యాశాఖ అధికారులు గుడ్లు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటారు.

ఆదేశాలు అందాయి..



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై వారానికి మూడు గుడ్లు ఇస్తాం. గుడ్లు ఇచ్చే రోజున భోజన పథకం నిర్వాహకులకు ప్రభుత్వం ఇచ్చే బిల్లులో విద్యార్థుల సంఖ్య మేరకు కోత విధిస్తారు. విద్యార్థుల్లో పోషక లోపాలు తగ్గుతాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడ్ల వినియోగం, మిగులు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది.

–సెల్వరాజ్, ఎంఈవో

జిల్లాలో 1000 కిలోమీటర్ల సీసీ రోడ్లు

- జెడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు


రవికుమార్ నాయుడు

తిరుపతి రూరల్ : జిల్లాలో 1,000 కిలోమీటర్ల మేర సీసీరోడ్లు వేయనున్నట్లు జెడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి పంచాయతీలో కిలోమీటరుకు తగ్గకుండా సీసీ రోడ్లు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పంచాయతీల నుంచి ప్రతిపాదనలు వచ్చాయని, కొన్ని చోట్ల పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'నీరు–ప్రగతి, పంట సంజీవని, హార్టికల్చర్, డ్రిప్ ఇరిగేషన్, జీఓ వేస్ట్ పంచాయతీలు, ఓడీఎఫ్ గ్రామాలు, సీసీరోడ్లు, మొక్కలు నాటే కార్యక్రమం, ఇళ్లు, సంక్షేమం' అనే పది అంశాలపై మెరుగైన ప్రగతి సాధించేలా క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశం చేస్తున్నట్లు తెలిపారు. కాలువలు, చెరువు పోరంబోకు ప్రాంతాల్లో కాపురాలు ఉంటున్న వారు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎంపీటీసీ సభ్యుల గౌరవ వేతనం ఇవ్వడంపై 29వ తేదీ వరకు ట్రెజరీ ఆంక్షల వల్ల వీలు కాలేదని, ఒకటి, రెండు రోజుల్లో అందేలా చూస్తామన్నారు.

ప్రొఫెసర్ దయాకర్‌కు ఘన సన్మానం


సన్మాన సభను ప్రారంభిస్తున్న రెక్టార్ భాస్కర్

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూనివర్సిటీ ఎడ్యుకేషన్ విభాగంలో పనిచేస్తూ సోమవారం ఉద్యోగ విరమణ చేసిన ప్రొఫెసర్ వి.దయాకర్ రెడ్డిని విద్యార్థులు, పరిశోధకులు, బీఈడీ కళాశాలల యజమానులు ఘనంగా సన్మానించారు. రెక్టార్ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో రెక్టార్ మాట్లాడుతూ దయాకర్ రెడ్డి నిబద్ధత కలిగిన ఆచార్యుడని పేర్కొన్నారు. సమావేశంలో రామిరెడ్డి రాయలసీమ విద్యాసంస్థల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, కొండారెడ్డి రాయలసీమ విద్యాసంస్థల చైర్మన్ కొండారెడ్డి పాల్గొన్నారు.

వేదిక్ వర్సిటీ ఇన్‌చార్జి వీసీగా పోలా భాస్కర్


బాధ్యతలు స్వీకరిస్తున్న పోలా భాస్కర్

యూనివర్సిటీ క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా టీటీడీ జేఈఓ పోలా భాస్కర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు వీసీగా పనిచేసిన ప్రొఫెసర్ కేఈ దేవనాథన్‌కు ఈ ఏడాది ఫిబ్రవరి 20తో పదవీ కాలం ముగిసినా ఇప్పటి వరకు ఇన్‌చార్జి వీసీగా కొనసాగారు. తన మాతృ సంస్థ రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠానికి ఆయన ప్రొఫెసర్‌గా వెళ్లారు. దేవనాథన్ వర్సిటీ సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆదర్శ గురుకులం ప్రారంభించడంతో పాటు 25 జాతీయ, 2 అంతర్జాతీయ సదస్సులు నిర్వహించారు. 70 గ్రంథాలను ప్రచురించారు.

బాధ్యతలు స్వీకరించిన భాస్కర్..

ఇన్‌చార్జి వీసీగా నియమితులైన పోలా భాస్కర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వర్సిటీ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రాధేశ్యామ్, డీన్లు శ్రీనివాసాచార్యులు, తారకరామశర్మ పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్ మృతి


వసంత హరినాయుడు

పుత్తూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం సింగిల్ విండో అధ్యక్షుడు వసంత హరినాయుడు మృతి చెందారు. ఆదివారం మండల పరిధిలోని వేపగుంట క్రాస్ వద్ద ద్విచక్ర వాహనంలో వెళుతుండగా మినీ బస్సు ఢీకొనడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అనంతరం తిరుపతికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం సోమవారం సాయంత్రం చెన్నైకు ప్రత్యేక హెలికాప్టర్‌లో తరలించారు. కాగా చెన్నై చేరుకోగానే పరిస్థితి విషమించి ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషయం తెలియడంతో పరమేశ్వరమంగళంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి ఎంపీపీ గంజి మాధవయ్య ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

అమ్మపాలే బిడ్డకు అమృతం

- నేటి నుంచి జిల్లాలో తల్లిపాలవారోత్సవం
- వారం పాటు అవగాహన కార్యక్రమాలు
- వంద శాతం పెంచడమే లక్ష్యమంటున్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ



చిత్తూరు రూరల్:

అమ్మపాలే చంటిబిడ్డకు అమృతం..బిడ్డ ఆకలి కేకలు అమ్మకే వినిపిస్తాయి. పొత్తిళ్లల్లో బిడ్డకు అమ్మ ఒడే సర్వసం. అమ్మపాలు బిడ్డ ఆకలి తీర్చడమే కాదు ఔషధాలు బిడ్డ శరీరంలో నింపే శక్తి తల్లిపాలకు ఉంది. అంతటి సుగుణాలు సొంతం కాబట్టే 'బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా' ఏటా లక్ష్యంతో తల్లిపాలపై తల్లుల్లో చైతన్యం కల్పించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏటా ఆగస్టు 1 నుంచి వారం రోజుల పాటు అంటే తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోంది.

వారంరోజుల పాటు కార్యక్రమాలు..

జిల్లాలో 27,036 మంది గర్భిణులు, 25,607 మంది బాలింతలు ఉన్నారు. వీరికి ఈ వారం పాటు తల్లిపాల ఆవశ్యకతను తెలపడమే లక్ష్యంగా జిల్లాలోని ఐసీడీఎస్ అధికారులు కార్యాచరణ రూపొందించారు. జిల్లాలో బిడ్డ పుట్టిన వెంటనే 80 శాతం తల్లులు తమ బిడ్డలకు ముర్రుపాలు అందిస్తున్నారు. కేవలం 30 శాతం మంది మాత్రమే ఆరు నెలల పాటు తమ పిల్లలకు పాలు పడుతున్నారు. ఇది 100 శాతానికి చేరాలన్నదే లక్ష్యం. దీంతో చంటిబిడ్డల తల్లులకు, గర్భిణులకు అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

కార్యక్రమాలు ఇలా..

సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఏటా నిర్వహిస్తోంది. అందులో భాగంగా మొదటి రోజు మంగళవారం అంగన్ వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మహిళ సంఘాలకు చెందిన మహిళలతో తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. తరువాతి రోజు నుంచి పర్యవేక్షకులు, ఆశావర్కలు, వైద్య సిబ్బంది గర్భిణులు, బాలింతల ఇంటింటికీ వెళ్లి బిడ్డకు పాలు ఇచ్చేటప్పుడూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు. డబ్బా పాలు అందించడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తారు. మండల స్థాయిలోని సీడీపీఓలు, పర్యవేక్షకులు, మహిళా సంఘ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. జిల్లాస్థాయిలో పీడీ, సీడీపీఓ, ఆరోగ్య, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, తల్లులు, బాలింతలతోపాటు జిల్లాస్థాయి అధికారులను భాగస్వామ్యం చేసి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. ఏడో రోజు గ్రామాలు, పట్టణాల్లోని బాలింతలు బిడ్డలకు తల్లిపాలు ఇస్తున్నప్పుడు తీసుకునే జాగ్రత్తలను పర్యవేక్షిస్తారు.

తల్లిపాలతో ప్రయోజనాలెన్నో..

- తల్లిపాలు పాలు తాగిన పిల్లల్లో రోగ నిరోధక శక్తి, ఎముకల పెరుగుల సక్రమంగా పెరుగుతుంది.
- తల్లిపాలు తాగడం వల్ల బిడ్డకే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.
- బిడ్డకు పాలు ఇచ్చే స్త్రీల్లో రొమ్ము కేన్సర్, అండాశయ కేన్సర్ ముప్పు తక్కువగా ఉంటుందని వైద్య నిపుణుల అధ్యయనంలో తేలింది.
- డబ్బా పాలు బిడ్డను రకరకాల వ్యాధుల బారిన పడేలా చేసే అవకాశం ఉంది.

జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నాం..

మంగళవారం నుంచి వారం పాటు తల్లిపాల వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని కార్యకర్తలను ఆదేశాలు ఇచ్చాం. తల్లిపాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తాం. వంద శాతం పూర్తి చేయాలన్నదే మా లక్ష్యం. ఆ దిశగా అందరూ సమిష్టిగా పని చేయాలి. ముఖ్యంగా తల్లులు తల్లిపాలపై అవగాహన కలిగి ఉండాలి బిడ్డల క్షేమాన్ని చూడాలి.

– లక్ష్మి, ఐసీడీఎస్ పీడీ

2019కల్లా ఐఐటీకి సొంత భవనం

- జనవరి నుంచి ఎంఎస్, పీహెచ్‌డీ తరగతులు
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎంటెక్ తరగతులు
- అనుభవజ్ఞులైన అధ్యాపకుల నియామకం
- ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్.సత్యనారాయణ



సదస్సులో మాట్లాడుతున్న ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్.సత్యనారాయణ, పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

తిరుపతి ఎడ్యుకేషన్: ఐఐటీ తరగతులను 2019 కల్లా సొంత భవనంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్.సత్యనారాయణ తెలిపారు. 2017–18వ సంవత్సరానికి తిరుపతి ఐఐటీలో ప్రవేశం పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులకు రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేర్లపాక వద్ద ఐఐటీకి కేటాయించిన స్థలంలో భవన నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. నిధుల బిల్లు మంజూరు కాగానే మెయిన్ క్యాంపస్ డిజైన్ స్థాయి నుంచి నిర్మాణ స్థాయికి చేరుకుంటుందన్నారు. ఈ ఏడాది నూతన బ్యాచ్‌కు తాత్కాలికంగా ఐసెర్‌లో హాస్టల్ వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. సొంత స్థలంలో జనవరి కల్లా 620 మంది సామర్థ్యంతో కూడిన ట్రాన్సిట్ హాస్టల్‌ను అత్యాధునిక వసతులతో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అక్కడే అన్ని బ్రాంచ్‌లకు సంబంధించి అత్యాధునిక వర్క్‌షాపులు, ల్యాబ్‌లు, క్రీడామైదానం ఏర్పాటు చేస్తామన్నారు.

జనవరి నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్..

ఇప్పటి వరకు తిరుపతి ఐఐటీలో బీటెక్ వరకే విద్య అందుబాటులో ఉండేది. అయితే వచ్చే జనవరి నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్(ఎంఎస్) తరగతులు కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే 11 మంది విద్యార్థులు వివిధ బ్రాంచ్‌లకు అడ్మిషన్లు పొందారని పేర్కొన్నారు. అలాగే జనవరి నుంచి పీహెచ్‌డీ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఎంటెక్ విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. తిరుపతి ఐఐటీకి 45 మంది అధ్యాపకుల పోస్టులను భర్తీ చేశామన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అన్ని ఐఐటీలతో సమానంగా విద్యార్థులకు బోధన అందిస్తామన్నారు. మంగళవారం ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థులు ఐఐటీ విద్యపై అవగాహన, వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటారన్నారు. ఐఐటీ తిరుపతి ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టీఎస్ నటరాజన్, ప్రాజెక్ట్ అడ్వైజర్ వి.ఆదినారాయణ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి


మృతుడు విక్రమ్‌బాబు

శ్రీకాళహస్తి రూరల్: ట్రాక్టర్ ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి శ్రీకాళహస్తి మండలంలో చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి రూరల్ ఎస్ఐ ఏటి.స్వామి కథనం మేరకు తొట్టంబేడు మండలం పెద్దకన్నలి గ్రామానికి చెందిన తిరుపాల్ కుమారుడు విక్రమ్‌బాబు(29) శ్రీకాళహస్తి మండలంలోని పోలి పంచాయతీ పరిధిలోని భీమవరంలో ఆదివారం తమ బంధువుల ఇంట్లో జరిగిన ఓ కార్యక్రమానికి వెళ్లాడు. అయితే బంధువుల ఇంట్లో ఒకరికి జ్వరంగా ఉండడంతో మాత్రల కోసం ఆదివారం రాత్రి ద్విచక్రవాహనంలో వాంపల్లి వెళ్లాడు. పోలి ఎస్టీకాలనీ సమీపంలోకి రాగానే అదుపుతప్పి ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ప్రమాదంలో విక్రమ్‌బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా కేసు నమోదు చేసి పోస్టుమార్టమ్ కోసం మృతదేహన్ని పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

హంద్రీ-నీవా భూసేకరణ పూర్తి

- సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల పెట్టె
- వాయల్పాడు-కలకడ రైల్వే లైన్ సర్వే
- రెవెన్యూ కోర్టులో 2వేల కేసులు


విలేకరులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

మదనపల్లె రూరల్: హంద్రీ-నీవా కాలువ పూర్తి చేసేందుకు ప్రధాన అడ్డంకిగా మారిన భూసేకరణ పనులు పూర్తయినట్లు సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం సబ్ కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతూ కుప్పం ఎస్వోగా అదనపు బాధ్యతలు స్వీకరించినందున ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న సమస్యకు పరిష్కారంగా సబ్ కలెక్టరేట్‌లో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారమూ జరిగే ప్రజావాణి, శనివారం రెవెన్యూ కోర్టు మినహా మిగిలిన రోజుల్లో తాను కార్యాలయంలో అందుబాటులో లేనప్పుడు ప్రజలు ఫిర్యాదుల పెట్టెలో అర్జీలు వేయాలన్నారు. కార్యాలయంలోకి వచ్చిన వెంటనే తానే స్వయంగా వాటిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కడప-బెంగళూరు రైల్వే లైనుకు సంబంధించి వాయల్పాడు-కలకడ మార్గంలో సర్వే పనులు జరుగుతున్నాయన్నారు. సబ్ కలెక్టరేట్‌లో స్వచ్ఛ సరేక్షణ్ కార్యక్రమం కింద కార్యాలయానికి రంగులు వేయడం, సిటిజన్ చార్ట్, పిటిషన్ బాక్స్ తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మీ-సేవకు సంబంధించి గతంలో 12వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే వాటిని ప్రస్తుతం 150-200లోపునకు తీసుకువచ్చామన్నారు. కుప్పం-కృష్ణగిరి హైవే పనుల్లో భాగంగా 19 గ్రామాల్లో భూసేకరణ పూర్తయిందన్నారు. బసినికొండ డ్రైవర్స్ కాలనీ, గంగమ్మగుడి, మొలకలదిన్నె కాలనీలలో ఎన్‌హెచ్-42 అలైన్‌మెంట్ మార్చామని, ఇళ్లకు ఎలాంటి ఢోకా లేదని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని రూపుమాపేందుకు 1100 కాల్ సెంటర్‌కు ఫోన్‌చేసి తమ సమస్యలు చెప్పాలన్నారు. పీలేరు-రాయచోటి మార్గంలో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు.

72 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్ల నియామకం

బి.కొత్తకోట: గృహ నిర్మాణ శాఖలో కొత్తగా 72 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను నియమిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కొత్త వర్క్ ఇన్‌స్పెక్టర్లు సోమవారం నుంచి వారికి కేటాయించిన మండలాల్లో బాధ్యతలు చేపడుతున్నారు. 2016-17లో జిల్లా వ్యాప్తంగా 15,600 గృహాలు మంజూరయ్యాయి. 2017-18, 2018-19 సంవత్సరాలకు సంబంధించి ఒకేసారి ఒక్కో నియోజకవర్గానికి 2,200 ఇళ్లను మంజూరు చేశారు. ఇవిగాక పూర్తికాని ఇందిరమ్మ గృహాలు ఉన్నాయి. ప్రస్తుతం ఒక మండలానికి ఒక ఏఈ, ఒక వర్క్ ఇన్‌స్పెక్టర్ విధుల్లో ఉండాలి. కొన్నిచోట్ల ఒక ఏఈ లేదా వర్క్ ఇన్‌స్పెక్టర్ మాత్రమే పనిచేస్తున్నారు. నిర్మాణాలు వేగవంతం చేయాలంటే అదనపు సిబ్బంది అవసరమని గుర్తించారు. అందుకే అదనంగా నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మండలానికి ఏఈతో పాటు ఇద్దరు వర్క్ ఇన్‌స్పెక్టర్లు పనిచేస్తారు. కొత్త వారిని ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించారు.

దేవస్థానం స్థలంలోని ఇళ్లకు రిజిస్ట్రేషన్


శ్రీకాళహస్తీశ్వరాలయ బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్, ఈఓ

- త్వరలో మాస్టర్ ప్లాన్ వేగవంతం
- రూ.6కోట్లతో అన్నదాన మండపం
- రూ.10కోట్లతో రోడ్డు నిర్మాణం
- శ్రీకాళహస్తీశ్వరాలయ బోర్డు సమావేశంలో ఆమోదం

శ్రీకాళహస్తి: స్థానిక కైలాసగిరి కొండల వద్ద 34 ఎకరాల దేవస్థానం స్థలంలో స్థానికులు నిర్మించుకున్న ఇళ్లకు దేవస్థానం వారే రిజిస్ట్రేషన్ చేసిస్తారని ఆలయ చైర్మన్ పోతుగుంట గురవయ్యనాయుడు, ఈఓ భ్రమరాంబ తెలిపారు. సోమవారం దేవస్థానం పరిపాలన భవనం సమావేశపు హాల్‌లో ట్రస్ట్‌బోర్డు సమావేశం నిర్వహించారు. ఇందులో పలు అంశాలకు ఆమోదం తెలిపారు. ఆ వివరాలను ఈఓ, చైర్మన్ మీడియాకు వివరించారు. దేవస్థానం భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారి నుంచి మార్కెట్ విలువ ధరను వసూలు చేసి, వారి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఆలయానికి చెందిన శివసదన్ వద్ద రూ.6 కోట్లతో అన్నదాన మండపం నిర్మించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. దుర్గమ్మ కొండ పాదాల మీదుగా స్వర్ణముఖి నది ఒడ్డు వరకు రూ.10కోట్లతో రోడ్డు నిర్మించాలని తీర్మానించినట్లు వెల్లడించారు. కైలాసగిరి కొండపై శివపార్వతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని బోర్డులో నిర్ణయించినట్లు తెలిపారు. దక్షిణగోపురం సమీపంలో నిర్వహిస్తున్న చండీ, రుద్రయాగాలను ఇకపై ఆలయ ఆవరణలోని బ్రహ్మగుడి వద్ద నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సమావేశానికి ఆరుగురు సభ్యులు గైర్హాజరయ్యారు. ఆలయ సభ్యులు కంఢ్రిగ ఉమ, మల్లెమాల ప్రమీలమ్మ, కాసరం రమేష్, పీఎం చంద్ర, సిద్దులయ్య, వెంకట్రామనాయుడు, చెత్తమనాయుడు, ఆలయ ఈఈ వెంకటనారాయణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

రుణాలివ్వడానికి సిద్ధంగా ఉన్నాం

– జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి

చిత్తూరు ఎడ్యుకేషన్ : ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రుణాలను మంజూరు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆ బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొంగారెడ్డిపల్లెలో ఉన్న ఆ బ్యాంకు సమావేశ మందిరంలో అగ్రికల్చర్, సిరికల్చర్, డీఆర్‌డీఏ, లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు సంబంధించిన పనులను తెలియజేస్తే వాటికయ్యే రుణాన్ని మంజూరు చేస్తామన్నారు. మండల సమాఖ్యలకు వచ్చే రుణాల గురించి, మనకోడి, చిత్తూరు కోడి పథకం వివరాల గురించి చర్చించారు. సిరికల్చర్ శాఖ ద్వారా స్వయం ఉపాధి రుణాలు, రైతులకు ఉపయోగపడే షెడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి, బుధవారం లోపు తనకు అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

మఠం భూముల నిగ్గుతేల్చే వరకు నిద్రపోం

- జైలుకెళ్లడానికైనా సిద్ధం
- సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు


తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నేతల నిరసన

పెద్దతిప్పసముద్రం: మండలంలోని పట్టెంవాండ్లపల్లి పంచాయతీ 1/1 సర్వే నంబర్‌లోని 721 ఎకరాల మఠం భూముల వ్యవహారం తేలే వరకు నిద్రపోయేది లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు స్పష్టం చేశారు. రైతులకు కేటాయించి, వారు సాగు చేసుకుంటున్న మఠం భూములను వేరొకరికి కేటాయించడం, ఓ రైతు ఆత్మహత్యాయత్నం చేయడంతో సీపీఐ నాయకులు రైతుల పక్షాన పోరాడేందుకు నడుం బిగించారు. ఈ క్రమంలో సోమవారం రామానాయుడుతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యుడు క్రిష్ణప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు సాంబ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మనోహర్‌నాయుడు తదితరులు మఠం భూములు, రైతులు కొనుగోలు చేసిన భూములు, సాగుచేసిన పంటలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని 34 మంది రైతులు కొనుగోలు చేసిన భూముల వివరాలను రికార్డుల నుంచి ఎందుకు తొలగించారని తహసీల్దార్ హనుమంతును అడిగారు. ఇది మఠపరమైన భూమి (రిలీజిఎస్ ఎండోమెంట్ ల్యాండ్) అని, డీ నోటిఫికేషన్ కాకుండానే పవర్ ఆఫ్ పట్టా ఇవ్వడంతో జీపీని కూడా రద్దు చేశామని, కోర్టులో కేసు నడుస్తుండటంతో ఈ సమస్యను పరిష్కరించడం తన పరిధిలో లేదని తహసీల్దార్ చెప్పారు. వీఆర్వో షంషాద్ అలి సబ్ కలెక్టర్ వద్దకెళ్లి మాట్లాడుకోండని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో నాయకులు మండిపడ్డారు. వీఆర్వోను సస్పెండ్ చేయాలని కార్యాలయం ఎదుట బైఠాయించారు. రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ ఐదు తరాలుగా మఠాధిపతులకు శిస్తు చెల్లించి రైతులు భూములు సాగు చేసేవారని, శిస్తు కట్టలేని పరిస్థితుల్లో భూములు బీడుగా వదిలేస్తే ఎక్కడ అన్యాక్రాంతమైపోతాయోనని భావించిన మఠాధిపతులు క్రిష్ణ అనే ఏజంటును నియమించి అతడి ద్వారానే జనరల్ పవర్ ఆఫ్ పట్టా చేయించి 1996 జనవరిలో రైతులకు రిజిస్టర్ చేయించి విక్రయించారని అన్నారు. రిజిస్టర్ పత్రాల ఆధారంగా రెవెన్యూ సిబ్బంది పాసు పుస్తకాలు ఇవ్వడంతో బ్యాంకుల్లో పంట రుణాలు పొందారన్నారు.

సామూహిక సెలవులో వీఆర్వోలు..

భూముల వ్యవహారంపై మండలంలోని పట్టెంవాండ్లపల్లి పంచాయతీ వీఆర్వో షంషాద్ అలిని సోమవారం పలువురు వ్యక్తులు దుర్భాషలాడినందుకు నిరసనగా మండలంలోని వీఆర్వోలు సామూహిక సెలవు ప్రకటించారు. భయానక వాతావరణంలో తాము విధులు నిర్వర్తించలేమని స్పష్టం చేశారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి


సుందర్‌రావు మృతదేహం

మదనపల్లె క్రైం: విద్యుత్ షాక్‌తో పట్టణంలోని శేషప్పతోటకు చెందిన ఎంజే శామ్యూల్ కుమారుడు సుందర్‌రావ్(50) మృతి చెందాడు. ఇంట్లో మరమ్మతు పనులు చేస్తుండగా షాక్ గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సుందర్‌రావ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనికి సంబంధించి తమకు ఫిర్యాదు అందలేదని టూటౌన్ ఎస్‌ఐ నాగేశ్వరరావు తెలిపారు.

పాముకాటుతో చిన్నారి మృతి


జలజాక్షి మృతదేహం

కలకడ: పాముకాటుతో విద్యార్థి మృతి చెందిన ఘటన మండలంలోని కదిరాయచెర్వు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. సి.రఘునాథ కుమార్తె జలజాక్షి (5) గుర్రంకొండ ఏబీసీ స్మార్ట్ పాఠశాలలో యూకేజీ చదువుతోంది. ఆదివారం రాత్రి తల్లిదండ్రులతో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా నాగుపాము కాటేసింది. ఉదయం జలజాక్షి నోటి నుంచి నురుగు వచ్చి ఉండడం, అప్పటికే చనిపోయి ఉండడంతో పాము కాటేసి ఉంటుం దని గుర్తించారు. ఇంటి పక్కనే నాగుపాము ఉండడంతో కొట్టి చంపేశారు. పాప చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

విద్యుత్ షాక్‌తో గుర్తు తెలియని మహిళ మృతి


మహిళ మృతదేహం

రామసముద్రం: విద్యుత్ షాక్‌తో గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. మండలంలోని అరికెల పంచాయతీ గోసువారిపల్లెకు చెందిన బి.రమణారెడ్డి పొలం వద్ద బోరు స్టార్టర్‌కు అమర్చిన విద్యుత్ వైరు మరమ్మతులకు గురైంది. అటు వైపుగా వెళ్లిన గుర్తు తెలియని మహిళ షాక్‌కు గురైంది. చుట్టుపక్కల పొలాల్లో రైతులు గమనించి అక్కడికి చేరుకునే లోపే ఆమె మృతి చెంది ఉంది. మృతురాలికి 55 సంవత్సరాలు ఉంటాయి. పింకు చీర కట్టుకుంది. రైతులు ఇచ్చిన సమాచారం మేరకు వీఆర్వో మల్లికార్జున, ఎస్‌ఐ సోమశేఖర్ అక్కడికి చేరుకుని స్థానికులను విచారించారు. రెండు, మూడు రోజులుగా చుట్టుపక్కల గ్రామాల్లో ఆమె మతిస్థిమితం లేకుండా తిరుగుతుండేదని రైతులు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భాషా పండితుల సమస్యలు పరిష్కరించండి


డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న భాషోపాధ్యాయ సంఘం నాయకులు

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దొడ్డా ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్ డీఈవో శామ్యూల్‌ను కోరారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు, హిందీ, ఉర్దూ తదితర భాషా పండితులకు పదోన్నతులు కల్పించిన తర్వాత బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. భాషా పండితుల పోస్టులు అప్‌గ్రేడ్ అయినప్పటికీ పదోన్నతులు కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ మేరకు డీఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ అసోసియేషన్ జిల్లా సహ అధ్యక్షురాలు వైదేహి, నేతలు దామోదరయ్య, కృష్ణమూర్తి, తేజోవతి పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

వాల్మీకిపురం: కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వాల్మీకిపురం పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు.. స్థానిక కొత్తపేటవీధికి చెందిన కుప్పుస్వామి భార్య అరుణ (35) కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈమెకు ఒక కొడుకు, కూతురు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి
చిత్తూరు
మంగళవారం । ఆగస్టు । 1 । 2017

తట్టును Vaccination తరిమేద్దాం..!



పోలియో వ్యాధిని ఎలాగైతే ప్రజలంతా సమష్టిగా నిర్మూలించగలిగారో.. ఇదే తరహాలో మీజిల్స్ (తట్టు), రుబెల్లా (మశూచి) వ్యాధులను నిర్మూలించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్లను జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి పిల్లలకు వేయనున్నారు. ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు ఈ టీకాలను వేయడానికి జిల్లా వైద్య ఆరగ్యోశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

- నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఎంఆర్ టీకాలు
- 10 లక్షల మంది పిల్లలకు వ్యాక్సిన్లు
- 17 వేల మంది సిబ్బంది నియామకం

చిత్తూరు అర్బన్ : తట్టు, మశూచి నివారణకు గాను ఇప్పటి వరకు 9నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు రెండు టీకాలను వేర్వేరుగా వేస్తున్నారు. జూలై 29న వీటిని ఆపేశారు. ఈ రెండు టీకాల స్థానంలో ఎంఆర్ వ్యాక్సిన్ ఒక్కటే వేస్తారు. ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా ఈ టీకా రక్షిస్తుంది. భావితరాల్లో ఈ వ్యాధుల అవశేషాలు కూడా కనిపించకూడదని కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలిసి ఈ టీకాను వేయిస్తోంది.

వేసుకోకుంటే..

తట్టు, మశూచి టీకాలు ఇప్పటికే వేసుకున్న పిల్లలకు సైతం ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 మధ్య తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి. ఈ టీకా వేసుకోకుంటే గర్భం దాల్చిన మహిళలకు అంగవైకల్యం ఉన్న పిల్లలు పుట్టడం, గుండె జబ్బులు రావడం, శరీరంలోని పలు గ్రంథులు ఉబ్బిపోయే అవకాశాలున్నాయి. చిన్నపిల్లల్లో నరాల వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం, ఒక్కోసారి మృత్యువాత పడటం కూడా జరుగుతుంది.

ఎక్కడెక్కడ వేస్తారు..?

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీకాలు వేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ, జిల్లాలోని 102 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఏరియా ఆసుపత్రుల్లో ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తారు. టీకా వేసిన అర్ధగంట పిల్లల్ని అదే ప్రదేశంలో పర్యవేక్షణలో ఉంచుతారు. ఆగస్టు 1 నుంచి 15 వరకు అన్ని విద్యాసంస్థల్లో, 16 నుంచి 31 వరకు అంగన్వాడీ, బడి బయటి పిలలకు, సెప్టెంబర్ 8 వరకు బస్టాండు, రైల్వే స్టేషన్లు, ఇతర ప్రాంతాల్లో ఎంఆర్ టీకా వేస్తారు.

కలెక్టర్ పర్యవేక్షణ..

టీకాలను ప్రతిరోజూ ఎంతమందికి వేశారు..? ఎక్కడెక్కడ వేశారనే వివరాలను తెలుసుకోవడానికి కలెక్టర్ ప్రద్యుమ్న ఓ యాప్‌ను తయారు చేయించారు. ఇప్పటికే దీనిపై వైద్యాధికారులకు శిక్షణ కూడా ఇప్పించారు. సాయంత్రం 6 గంటలకు జిల్లాలో ఎంతమంది పిల్లలకు ఎంఆర్ టీకాలు వేశారని కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తారు.

జిల్లాలో ఇలా..

టీకాలు వేయాల్సిన పిల్లలు

పట్టణ ప్రాంతాల్లో	గ్రామీణ ప్రాంతాల్లో
1,72,856	7,48,164

పాఠశాలల పిల్లలు	బడి బయటి పిల్లలు
6,54,471	2,66,549

టీకాలు వేసే ఆసుపత్రులు	టీకాలు వేసే సిబ్బంది
963	17వేల మంది

అందుబాటులో ఉన్న టీకాలు	10.22 లక్షలు



తలకోనలో గజరాజుల కసరత్తులు

- జూ ఏనుగులకు అటవీ వాతావరణంలో శిక్షణ

కొనసాగుతున్న కుంకీ ఆపరేషన్

తిరుపతి రూరల్ : చిత్తూరు, కడప సరిహద్దు అటవీప్రాంత గ్రామాల్లో పంటపొలాలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమేసేందుకు అటవీశాఖ తలకోన అడవుల్లో కుంకీ(శిక్షణ పొందిన ఏనుగులతో నిర్వహించే తరిమే ప్రక్రియ) ఆపరేషన్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఇన్నాళ్లు జూలో విశ్రాంతి తీసుకున్న గణేష్, సంరక్షణ కేంద్రం నుంచి వచ్చిన వినాయక, జయంత్ పేరు కలిగిన మూడు ఏనుగులకు తలకోన అడవుల్లో ప్రత్యేకంగా అటవీ వాతావరణంలో ముమ్మరంగా శిక్షణ ఇస్తున్నారు. వార్మప్ ఎక్సర్‌సైజులు చేయిస్తున్నారు. బరువులు ఎత్తడం, అడవిలో నడవడం, దాడులు చేయడం, దాడి చేసిన ఏనుగు నుంచి తప్పించుకోవడం వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. మూడు ఏనుగుల్లో ఒకదానిని దారి తప్పిన ఏనుగులా మార్చి మరో రెండు దానిని అదుపులోకి తీసుకునేలా భాకరాపేట రేంజ్ డీఆర్వో రఘునాథ్ ఆధ్వర్యంలో మావటీలు పొన్నుస్వామి, ఏలుమలై, రాములు పర్యవేక్షణలో ప్రాక్టీస్ చేయిస్తున్నారు. రోజు దాదాపు 10 కిలోమీటర్ల మేర అటవీప్రాంతంలో నడిపిస్తున్నారు. పొలాలపై దాడులు చేస్తున్న 18 ఏనుగుల మంద ప్రస్తుతం కల్యాణిడ్యామ్ పరిసరాల్లో ఉందని, మరో రెండు రోజుల్లో శిక్షణ పొందిన ఏనుగులతో మందను అడవిలోకి తరిమేయనున్నట్లు అటవీశాఖకు చెందిన ఓ అధికారి తెలిపారు.





శ్రీసిటీ..

- భారీ పెట్టుబడులతో ప్రగతి వైపు పరుగులు
- యువతకు మెరుగుపడుతున్న ఉపాధి అవకాశాలు
- సెల్‌ఫోన్ల నుంచి రైలుపెట్టెల వరకు అనేక పరిశ్రమల ఏర్పాటు


శ్రీసిటీ బిజినెస్ సెంటర్

పరిశ్రమల భేటీ.. కొలువుల మేటి


శ్రీసిటీ ఏరియల్ వ్యూ

...పొట్టి పొదల చిట్టడవి.. తమిళనాడుకు
...భూభాగంలా కనిపించేది.. చిత్తూరు,
... సరిహద్దుల్లో అభివృద్ధికి అందనంత
...బిక్కుమంటూ ఉండేది.. అలాంటిది 'ప
...సిన ప్రాంతమేనా ఇది!'.. అని మన
...మ్మలేని విధంగా తయారైంది. విశాల
...లు.. ఎత్తైన భవనాలు.. రాత్రీ పగలు
...ంతులు.. ఎన్నో ప్రత్యేకతలతో పారిశ్రా
...ంగా సత్యవేడు శ్రీసిటీ రూపుదిద్దు


...ముఖ్యమంత్రి వైఎస్సార్ 8 పరిశ్రమలను
...ం (ఫైల్ ఫొటో)

...లోని సత్యవేడు నియోజకవ
...టీ వివిధ దేశాలకు చెందిన
...ద్రంగా ప్రత్యేక స్థానాన్ని
...శానికే తలమానికమైన పరిశ్ర
...ర్పాటవుతున్నాయి. అదే స్థాయి
... అవకాశాలు దగ్గరవుతు
...కంపెనీలకు చెందిన సెల్
...యి. భారీ క్రేన్లు, నిర్మా
...పెద్ద పెద్ద మిషన్లు సిద్ధమవు
...మఘుమలు గుబాళిస్తు
...ళ్ల రెక్కలు విప్పుకుంటు
... ఉత్పత్తులకు ఊపిరిపోస్తున్న
...రంగా శ్రీసిటీ పురుడు పోసు

...చ్చిన ...2008..

... ఏర్పాటుకు 08.08.2008
...ప్పుకోవాలి. రెండు రాష్ట్రాల
...న్న సత్యవేడు నియోజకవర్గం
... వెనుకబడి ఉండడాన్ని
...మంత్రి, దివంగత నేత డాక్టర్
...హాసంకల్పంతో శ్రీసిటీ ఏర్పా
.... సత్యవేడు, వరదయ్యపాళెం
... గ్రామాలకు చెందిన రైతుల
...లు తొలి దశలో
... ఆగస్టు 8న వైఎస్సార్
...శ్రమలకు భూమిపూజ చేశారు.
...తీయ, అంతర్జాతీయ పెట్టు
...ంగా విస్తరిస్తోంది.

ఇప్పటి వరకు 150 పరిశ్రమలు..

400 పరిశ్రమలు ఏర్పాటే లక్ష్యంగా ఏర్పడ్డ శ్రీసిటీలో ఇప్పటికే 26 దేశాలకు చెందిన 150 కంపెనీలు ఏర్పాటయ్యాయి. అందులో 95 పరిశ్రమల్లో ఉత్పత్తులు ప్రారంభమై ప్రత్యక్షంగా, పరోక్షంగా 35వేల మందికి ఉపాధి లభిస్తోంది. ఎలక్ట్రానిక్స్, టెలీ కమ్యూనికేషన్స్, రక్షణ, సౌరశక్తి, ఏరోస్పేస్ పరికరాల ఉత్పత్తి, కార్లు, భారీ వాహనాలు, రైలు బోగీలు, ఖనిజాలను వెలికితీసే యంత్ర సామగ్రి, హార్డ్‌వేర్ ఉత్పత్తులకు సంబంధించిన భారీ పరిశ్రమలను ఇక్కడ స్థాపించారు. ఆటోమొబైల్ రంగానికి సంబంధించి ఒక్క జపాన్ దేశానికి చెందినవే 16 పరిశ్రమలు నెలకొల్పడం గమనార్హం.

ఒక్క పరిశ్రమలో 9వేల మంది మహిళలు..



శ్రీసిటీలో ఏర్పాటైన తైవాన్ దేశానికి చెందిన మొబైల్ ఫోన్ల తయారీ పరిశ్రమ రైజింగ్ స్టార్ మొబైల్ ఇండియా (ఫాక్స్‌కాన్) కంపెనీలో 9వేల మంది మహిళలు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. మొబైల్ ఫోన్ విడిభాగాలు తీసుకువచ్చి అసెంబుల్ చేయడమే వారు ఇక్కడ చేసే పని.పదో తరగతి చదివిన 18- 24 ఏళ్ల మహిళలను ఈ కంపెనీ యాజమాన్యం ఉద్యోగులుగా ఎంపిక చేసుకుంది. వీరు రూ.10వేల దాకా జీతం పొందుతున్నారు.

ఇదీ విజయ రహస్యం..

దేశంలోని అత్యధిక ఆర్థిక మండళ్లు (ఎస్‌ఈజెడ్) ఖాళీ జాగాలతో, చెట్టు పుట్టలతో బీడుపడగా, శ్రీసిటీ మాత్రం పెద్ద పెద్ద పరిశ్రమలతో విస్తరిస్తూనే ఉంది. ఇదంతా శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి సాధించిన అద్భుతం అని చెప్పవచ్చు. విదేశీ స్వదేశీ పరిశ్రమల కోసం వేర్వేరుగా భూమిని కేటాయిస్తూ, అక్కడ ప్రాంతాలకు అనువైన మౌలిక వసతులను కల్పిస్తున్నారు. 3800 ఎకరాలలో ఎస్‌ఈజెడ్, 2200 ఎకరాలలో డీటీజెడ్‌గా శ్రీసిటీని రూపకల్పన చేశారు.

సౌకర్యాల కల్పన..

శ్రీసిటీలోని వివిధ ప్రాంతాలను కలుపుతూ విశాలమైన రహదారులు, అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థ, మంచినీటి శుద్ధి కేంద్రం, విద్యుత్ పవర్ స్టేషన్, పోస్టాఫీసు, బ్యాంకులు, ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్, సర్వీస్ అపార్ట్‌మెంట్లు నిర్మించారు. దేశం నలుమూలలను కలిపే బ్రాడ్‌గేజ్ లైను మార్గాలు, ఆరు లైన్ల విశాలమైన జాతీయ రహదారి, చెన్నై, ఎన్నూరు, కృష్ణపట్నం ఓడరేవులు, చెన్నై, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయాలు శ్రీసిటీకి అత్యంత సమీపంలో ఉండటంతో పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రదేశాల్లో శ్రీసిటీ ఒకటిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సాధించింది.

ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు..

శ్రీసిటీలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ (ఐఎఫ్ఎంఆర్), చెన్నై బిజినెస్ స్కూల్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), భూములు కోల్పోయిన గ్రామస్తుల పిల్లల విద్యా అవసరాలకు సీబీఎస్ సిలబస్‌తో చిన్మయ మిషన్ ద్వారా చిన్మయ విద్యాలయం స్థాపించారు.

అత్యాధునిక వైద్యసేవలు..

ఇక్కడ 20 పడకలతో శంకర్ నేత్రాలయ కంటి ఆసుపత్రి, ఫ్రాంటియర్ లైఫ్‌లైన్ సంస్థ నిర్వహణలో 24 గంటల హెల్త్ సెంటర్, చిన్న పిల్లల వైద్యసేవల నిమిత్తం కంచి కామకోటికి చెందిన చిల్డ్రన్స్ హాస్పిటల్, మూత్ర పిండాల వ్యాధిగ్రస్తులకు అవసరమైన డయాలసిస్ యంత్రాన్ని ఫ్రాంటియర్ లైఫ్‌లైన్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచారు.

గ్రీన్ సిటీగా..

కాలుష్యరహిత పారిశ్రామిక మహానగరంగా తీర్చిదిద్దడానికి శ్రీసిటీ సెజ్‌కు చెందిన 12శాతం భూమిలో చెట్లు పెంచుతున్నారు. మొక్కల పెంపకానికి 12 హెక్టార్లలో నర్సరీని నిర్వహిస్తున్నారు. దేశంలోనే త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న బహుళ ఉత్పాదక



ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్‌ఈజెడ్)గా గుర్తించబడిన శ్రీసిటీ ఒక ఆదర్శ ఆర్థిక మండలిగా గుర్తింపు సంపాదించుకుంది.

శ్రీసిటీకి దక్కిన అవార్డులు..

శ్రీసిటీని ఉన్నత ప్రమాణాలతో పనిచేస్తున్న పారిశ్రామిక వ్యాపార నగరంగా అభివృద్ధి చేయడంతో పలు సంస్థల నుంచి శ్రీసిటీ అవార్డులను అందుకుంది. అసోచామ్ బెస్ట్ బిజినెస్ అవార్డు, టైమ్స్ నెట్‌వర్క్‌కు



చెందిన మోస్ట్ సస్టైనబుల్ ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీ, డబ్ల్యూసీఆర్‌సీ మోస్ట్ వ్యాలిబుల్ బ్రాండ్ అవార్డు, ఏబీపీ న్యూస్ బ్రాండ్ ఎక్సలెన్స్ అవార్డును శ్రీసిటీ దక్కించుకుంది.

నైపుణ్యాభివృద్ధికి ఉచిత శిక్షణ..

శ్రీసిటీలో ఉపాధి అవకాశాలను పెంచడానికి యాజమాన్యం ప్రత్యేకంగా వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. శ్రీసిటీ హెచ్ఆర్డీ శిక్షణా కేంద్రంలో ఐఎఫ్ఎస్ఎల్ సంస్థ ద్వారా ఇప్పటికే 4,500 మంది యువతకు వివిధ చేతివృత్తుల్లో శిక్షణ ఇచ్చారు. అలాగే తడ ఐటీఐలో టీవీఎస్ సంస్థ ఆధ్వర్యంలో మరో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సీమన్స్ సంస్థ ఆధ్వర్యంలో మరో శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, ఇక్కడ ఇంజినీరింగ్, డిప్లొమా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.

కలుపు తీసిన చేతుల్లో కంప్యూటర్లు..

శ్రీసిటీ ఏర్పాటు కాక ముందు కూలి పనులే మా జీవనాధారం. శ్రీసిటీ ఏర్పాటుతో మా జీవనశైలిలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. చదువు తక్కువైనా, శిక్షణ ఇచ్చి సెక్యూరిటీ ఉమెన్‌గా తీర్చిదిద్దారు. కంప్యూటర్‌పై అవగాహన కల్పించడంతో ప్రస్తుతం కంప్యూటర్ ద్వారానే ఎంట్రీ పాసులు ఇస్తున్నాం.

- పరిమళ, రేనా, శ్రీసిటీ గ్రామాలు

చిత్తూరు | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

బ్రహ్మోత్సవాలకు పటిష్ట చర్యలు

- ఇంజినీరింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి
- వందేళ్లు నిండిన ఆలయాల అభివృద్ధికి ప్రణాళికలు
- అధికారుల సమీక్షలో టీటీడీ ఈఓ సింఘాల్

తిరుపతి అర్బన్: ఈ ఏడాది సెప్టెంబర్ 23వ తేదీ నుంచి జరగనున్న తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తిరుమలలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన తిరుపతి పరిపాలనా భవనంలో వివిధ టీటీడీ పథకాలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులూ రాకుండా డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, సీసీ కెమెరాలను త్వరగా సమకూర్చుకోవాలని సీవీఎస్ఓ రవికృష్ణకు సూచించారు. అలాగే ఇంజినీరింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గరుడ సేవ రోజు దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు తిరుమలకు తరలిరానున్న దృష్ట్యా తిరుపతిలోనే పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వారికి పార్కింగ్ స్థలాలు సులువుగా తెలిసేలా సూచిక బోర్డులు, ఫ్లెక్సీలు నగరంలో ఏర్పాటు చేయాలన్నారు. వందేళ్లు నిండిన పురాతన ఆలయాలను గుర్తించి మరమ్మతులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. భక్తులకు సమాచారం అందించేందుకు వీలుగా ప్రత్యేక కాల్‌సెంటర్ సెల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. హర్యానాలోని కురుక్షేత్రలో, తమిళనాడులోని కన్యాకుమారిల్లో నిర్మిస్తున్న శ్రీవారి ఆలయాల వద్ద అర్చకులు, సిబ్బందికి అవసరమైన నివాస గృహాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో తిరుమల, తిరుపతి జేఈఓలు శ్రీనివాసరాజు, పోల భాస్కర్, సీవీఎస్ఓ రవికృష్ణ, ఎఫ్ఏ అండ్ సీఏఓ బాలాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్

బస్సులు సిద్ధం చేసుకోండి..

తిరుపతి సిటీ: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అన్ని డిపోల పరిధిలో ఉన్న బస్సులను కండిషన్‌లో పెట్టుకోవాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వి.నాగశివుడు ఆదేశించారు. ఆర్ఎం కార్యాలయంలో సోమవారం రాత్రి అన్ని డిపోల మేనేజర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ తిరుత్తణిలో జరగబోయే ఆడికృత్తిక మహోత్సవాలకు జిల్లా నుంచి 120 ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీటీఎం చంద్రశేఖర్, డిపో మేనేజర్లు, పార్థసారథి, విశ్వనాథ్, ఏటీఎంలు సురేష్‌బాబు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి సమస్యల వెల్లువ

- చంద్రన్న సంచార ఉద్యోగులకు కనీస వేతనాలివ్వాలి
- చిత్తూరులో డంపింగ్ యార్డును తరలించాలి


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

చిత్తూరు కార్పొరేషన్:

సమస్యలు పరిష్కరించాలని జిల్లాలోని ప్రజలు, సంఘాలు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీకోసం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రద్యుమ్న, జేసీ గిరీషా, డీఆర్వో రజియా బేగం, ట్రైనీ కలెక్టర్ కీర్తికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 132 ఆర్జీలు, 16 ఫోన్‌కాల్స్ వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కారించాలని సంబంధిం త అధికారులకు కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. గత ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 4257 ఆర్జీలు వచ్చాయన్నారు. జిల్లాలో సీఎం పర్యటించినప్పుడు వచ్చిన ఆర్జీలను కూడా తొందరగా పరిష్కారించాలని చెప్పారు. కలెక్టరేట్‌లో నిర్వహించే మీకోసం ఆర్జీల నివేదికను తెలుసుకోవడానికి తహసీల్దార్‌ను నియమించామన్నారు. గతవారం కుప్పంలో సీఎం పర్యటించిన సందర్భంగా 918 ఆర్జీలు వచ్చాయని, వీటిని తొందరగా పరిష్కారించాలని ఆదేశించారు.

ఉపాధ్యాయుడిని నియమించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఒడ్డుపల్లె చిన్నారులు, గ్రామస్తులు

తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతూ తవణంపల్లె మండలం ఒడ్డుపల్లె గ్రామస్తులు కలెక్టర్ ప్రద్యుమ్నను కోరారు. తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదివే విద్యార్థులు సుమారు 41 మంది వరకు ఉన్నారని, కానీ పాఠశాలలో ఉపాధ్యాయుడు లేని కారణంగా విద్యార్థులు కిలోమీటర్ దూరంలో ఉన్న ఉత్తరబ్రాహ్మణపల్లె పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఆ రహదారిలో నిత్యం వాహనాల రద్దీ ఉన్న కారణంగా ఇటీవల కాలంలో నలుగురు విద్యార్థులు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు.

పాఠశాలను పునఃప్రారంభించండి


పాఠశాల పునఃప్రారంభించాలని కోరుతున్న వంకాయలవారిపల్లె వాసులు

గుర్రంకొండ మండలం వంకాయలవారిపల్లెలో 1993వ సంవత్సరం నుంచి నడుస్తున్న పాఠశాలను రెండేళ్ల క్రితం మూసి వేశారని దాన్ని పునఃప్రారంభించాలని ఆ గ్రామస్తులు జేసీకి విజ్ఞప్తి చేశారు. బోడిమానువారిపల్లె, టి.రాచపల్లె, బురుజుపల్లె ప్రాంతాల పిల్లలు గతంలో వంకాయలవారిపల్లె పాఠశాలలో చదువుకునే వారన్నారు. ఇప్పుడు వారంతా 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న రామాపురం గ్రామానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రోడ్లు బాగా లేక పోవడంతో అవస్థ పడుతున్నారని, వంకాయలవారిపల్లెలో పాఠశాలను పునఃప్రారంభించాలని ఆ గ్రామస్తులు రంగయ్య, సుబ్రమణ్యం తదితరులు కోరారు.

కనీస వేతనాలివ్వాలని రిలే దీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న చైతన్య

చంద్రన్న సంచార చికిత్స వాహనంలో పనిచేస్తున్న ఉద్యోగులకు జీఓ నంబర్ 151 ప్రకారం కనీస వేతనాలివ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహారదీక్ష చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చైతన్య మాట్లాడుతూ ఉద్యోగులకు వెంటనే జీఓ నంబర్ 151 ప్రకారం వేతనాలు చెల్లించి, ఫుడ్ అలవెన్స్‌ను రూ.150కి పెంచాలని, ప్రతినెలా ఒకటో తేదీనే వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని కలెక్టర్ ప్రద్యుమ్నకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్‌రెడ్డి, ధనలక్ష్మి, తేజోవతి, సునీల్‌కుమార్, విజయ్‌శేఖర్, సుమలత, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డును తరలించాలి


ఓబనపల్లె డంపింగ్ యార్డు తరలించాలని జేసీని కోరడానికి వెళుతున్న జ్ఞానజగదీష్

నగరంలోని 47వ డివిజన్ ఓబనపల్లెలో ఉన్న డంపింగ్ యార్డును తరలించాలని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు జ్ఞానజగదీష్ జేసీ గిరీషాకు విజ్ఞప్తి చేశారు. డంపింగ్ యార్డు నుంచి వచ్చే దుర్గంధాన్ని ఆ ప్రాంతవాసులు భరించలేకున్నారని చెప్పారు. రోగాలబారిన పడుతున్నారన్నారు. కార్పొరేషన్ అధికారులు యార్డును తొలగిస్తామని మూడునెలల క్రితం హామీ ఇచ్చినా ఇంతవరకు అది జరగలేదన్నారు. డివిజన్‌లోని ఓబనపల్లె, కోడిగుట్ట, లెనిన్ నగర్, మరాఠి వీధుల్లో రోడ్డు సదుపాయం లేదని, కాలువలు లేవన్నారు. ఓబనపల్లెలో మందుబాబుల ఆగడాలు పెరుగుతోందని వాటిని నివారించాలని కోరారు.

పోలీసు గ్రీవెన్స్‌కు 29 ఫిర్యాదులు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఏఎస్పీ


చిత్తూరు(అర్బన్): నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు గ్రీవెన్స్‌కు 29 ఫిర్యాదులు అందాయి. ఏఎస్పీ రాధిక ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అలాగే డయల్ యువర్ ఎస్పీకి 22 ఫిర్యాదులు అందాయి. ఇందులో చిటీల నిర్వాహకులు మోసం చేశారని, భూ తగాదాలు తీర్చాలని, దంపతుల కేసులు పరిష్కరించాలని ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయి. వీటిపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రామకృష్ణ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

చోరీ కేసులో ఆరుగురి అరెస్టు

– టాటా ఏస్ వ్యాన్, రూ.1.60లక్షల స్వాధీనం

సత్యవేడు: శ్రీసిటీలోని బెర్గన్ పైప్స్ సపోర్ట్స్(ఇండియా)ప్రై.లిమిటెట్ కంపెనీలో జరిగిన ఇనుప తుక్కు చోరీ కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్లు సీఐ నరసింహులు తెలిపారు. సీఐ కథనం మేరకు... బెర్గన్‌పైప్స్ సపోర్ట్స్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో 4 టన్నుల ఇనుము తుక్కు చోరీ జరిగినట్లు కంపెనీ మేనేజర్ షేక్ అల్తాఫ్ ఈ నెల 16న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు నిఘా పెంచారు. సోమవారం మరోసారి కంపెనీలోని ఇనుప తుక్కు చోరీ చేసేందుకే టాటా ఏస్ మినీ వ్యాన్‌లో ఏ.మునిశేఖర్(32), సతీష్(41), బి.సురేష్(32), వి.వెంకటేశ్(36), సయ్యద్‌సమీర్(30), కే. మురుగన్(36) వచ్చారు. అక్కడే వేచి ఉన్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో వారు చోరీ చేసిన ఇనుప తుక్కును శ్రీకాళహస్తిలోని ఊరందూరు వద్ద ఉన్న స్టీల్ ఫ్యాక్టరీకి తరలించామని చెప్పారు. దీంతో వారి వద్ద ఉన్న రూ.1.60 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. మునిశేఖర్ (శ్రీకాళహస్తి)గతంలో బెర్గన్ పైప్స్ కంపెనీలో సెక్యూటీ ఆఫీసర్‌గా పని చేసి ఆగిపోయాడు. ప్రస్తుతం ఆదే ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సెక్యూరిటీ ఆఫీసర్ సతీష్ (సూళ్లూరుపేట)కలసి ఐరన్ తరలించేందుకు ఒప్పందం కుదుర్చుకొన్నారు. నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన వరదయ్యపాళెం ఎస్ఐ షేక్ షావళిని సీఐ అభినందించారు.

ఏసీ కిరణ్‌చౌదరికి పదోన్నతి


కిరణ్ చౌదరి

సాక్షి ప్రతినిధి, తిరుపతి: చిత్తూరు వాణిజ్య పన్నుల శాఖ డెప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఆడిట్ విభాగం అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వీఎస్ కిరణ్ చౌదరికి పదోన్నతి లభించింది. విజయవాడలో వాణిజ్య పన్నుల శాఖ కమిషనరేట్‌లో డిప్యూటీ కమిషనర్‌గా ఆయనకు పదోన్నతి కల్పించి, చిత్తూరు నుంచి బదిలీ చేసింది. వాణిజ్య పన్నుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి డాక్టర్ డి. సాంబశివరావు సోమవారం సాయంత్రం పదోన్నతి ఉత్తర్వులను విడుదల చేశారు. తిరుపతిలో కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తోన్న సీ వేణుగోపాల్‌కు పదోన్నతి కల్పించి అసిస్టెంట్ కమిషనర్‌గా చిత్తూరు బదిలీ చేశారు.

ఉత్తమ సేవలు అందించినప్పడే గుర్తింపు


ఎక్సైజ్ సీఐ వెంకట రమణారెడ్డి దంపతులను సన్మానిస్తున్న సీఐలు

కడప కార్పొరేషన్: ఉద్యోగ సమయంలో ఉత్తమ సేవలు అందించినపుడే ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఎక్సైజ్ సీఐలు జవహర్‌బాబు, తిరుపతయ్య, రమేష్, భూషణ్‌రెడ్డి, శ్రీనివాసమూర్తి అన్నారు. పలమనేరులోని క్యాటిల్‌ఫాం చెక్‌పోస్టులో ఎక్సైజ్ సీఐగా పని చేస్తూ సోమవారం ఉద్యోగ విరమణ చేసిన వెంకట రమణారెడ్డికి సన్మానించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖకు వెంకట రమణారెడ్డి అందించిన సేవలు విలువైనవని చెప్పారు. అనంతరం వెంకట రమణారెడ్డి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఎం నేత రాఘవులుతో పాటు 43 మందిపై కేసులు

చిత్తూరు అర్బన్: సీపీఎం రాష్ట్ర నాయకులు రాఘవులుతో పాటు ఆ పార్టీకి చెందిన 43 మందిపై చిత్తూరు పోలీసులు కేసు నమోదు చేశారు. గతవారం చిత్తూరు నగరంలోని కలెక్టరేట్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో కులవివక్షకు వ్యతిరేకంగా ధర్నా చేసిన విషయం తెలిసిందే. అయితే ధర్నా అనంతరం జాతీయ రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది కలిగిందంటూ టూటౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ముందస్తు అనుమతి లేకుండా రాస్తారోకో చేసినందుకు రాఘవులుతో పాటు ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి, చైతన్య, కందారపు మురళి తదితరులపై సెక్షన్ 341, 143, రెడ్‌విత్ 149 ఐపీసీ కింద కేసులు నమోదు చేశారు.


3,4 తేదీల్లో బదిలీ షెడ్యూల్ విడుదల

- పారదర్శకంగా టీచర్ల బదిలీలు
- నేటితో కొలిక్కి రానున్న ప్రక్రియ
- ఇన్‌చార్జి డీఈఓ శామ్యూల్


ఇన్‌చార్జి డీఈఓ శామ్యుల్

చిత్తూరు ఎడ్యుకేషన్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ షెడ్యూల్‌ను ఈనెల 3, 4 తేదీల్లో విడుదల చేసేందుకు కసరత్తు జరుగుతోందని ఇన్‌చార్జి డీఈఓ శామ్యూల్ తెలిపారు. ఆయన సోమవారం సాక్షితో మాట్లాడుతూ ఈ నెల 15 తేదీ లోపు ప్రక్రియ పూర్తి చేసేందుకు పనులు వేగవంతం చేశామన్నారు. రేషనలైజేషన్ కమిటీలో సభ్యులైన జిల్లా కలెక్టర్, జేసీ–2, ఇతర సభ్యుల నూతన ఆదేశాల మేరకు ప్రస్తుతం రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. రేషనలైజేషన్‌లో మూతబడే పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు దరఖాస్తు చేసుకోవడానికి ప్రస్తుతం ఉన్న వెబ్‌సైట్ మూతపడిందని, వెబ్‌సైట్‌ను మరోమారు ఓపెన్ చేయాలని రాష్ట్ర విద్యాశాఖాధికారులకు కోరామన్నారు. ఆ వెబ్‌సైట్ అందుబాటులోకి రాగానే తెలియజేస్తామని చెప్పారు. మంగళవారం నాటికి రేషనలైజేషన్ ప్రక్రియ ఒక కొలిక్కి వస్తుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే కౌన్సెలింగ్‌ను మాన్యువల్ పద్ధతిలో నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. బదిలీలు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. కాగా ప్రస్తుతం జరగబోయే బదిలీల్లో అధికశాతం మంది టీచర్లు మిగిలిపోయి, డీఈఓ పూల్ లోకి వస్తారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమన్నారు. ఇతర జిల్లాల్లో అలాంటి సమస్య ఉండవచ్చేమో గానీ ఇక్కడ మాత్రం అలాంటి మిగులు పరిస్థితి లేదన్నారు. కొన్నిచోట్ల ఉన్నా వారిని సమీపంలోని పాఠశాలలో సర్దుబాటు చేస్తామనానరు. డీఈఓ పూల్‌లోకి ఒక్క టీచర్ కూడా రారన్నారు.

అధినేతతో.. జేఎంసీ భేటీ



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ఆ పార్టీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త జంగాలపల్లె శ్రీనివాసులు సోమవారం భేటీ అయ్యారు. నియోజకవర్గ సమస్యలపై ఆయనతో చర్చించారు. జంగాలపల్లె వెంట జేఎంసీ శివ కూడా ఉన్నారు.

వెలుగుచూడని..
గిరిపుత్రిక కల్యాణం

- గుడిపాలలో అమలుకు నోచుకోని పథకం
- నష్టపోతున్న గిరిజనులు, ఎరుకలు
- మూడేళ్లలో ఒక్కరూ లబ్ధిపొందని వైనం

గుడిపాల: గుడిపాల మండలంలోని గిరిజనులకు గిరిపుత్రిక కల్యాణం పథకంపై అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. అసలు ఇలాంటి పథకం ఉందనే విషయం గిరిజనులకు తెలియకపోవడం శోచనీయం. మండలంలోని పశుమంద, అనుప్పు, గట్రాళ్లమిట్ట, పెరుమాళ్లకుప్పం, రెడ్డిగుంట, వేలురాంబట్టి తదితర గ్రామాల్లో వందలాది గిరిజన కుటుంబాలు ఉన్నాయి. అయితే వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి చేకూరడం లేదు.



2014లో పథకం ప్రారంభం

అటవీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 2014లో ఈ పథకాన్ని ప్రారంభించింది. 18 ఏళ్ల నిండిన ఎస్టీ యువతులకు వివాహమైతే సంబంధిత పత్రాలతో మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.50 వేలు ఆర్థికసాయం అందిస్తుంది. అయితే మండలంలో ఇప్పటివరకు ఒక్కరు కూడా ఉపయోగించుకోలేదు. పథకం అమలు గురించి ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు గిరిజనుల్లో అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

లబ్ధిఇలా..

గిరిజన యువతికి 18 ఏళ్లు పూర్తిగా నిండాలి. 2015 ఏప్రిల్ 1 తరువాత వివాహం జరిగి ఉండాలి. కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.1.50 లక్షలు మించకూడదు. పుట్టినతేదీ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను మీసేవ కేంద్రం ద్వారా పొంది ఉండాలి. వధూవరులు ఇద్దరి ఆధార్‌కార్డులు, వివాహ సమయంలో తీసిన ఫొటోలు, పెళ్లి పత్రికలు కలిగి ఉండాలి. సంబంధిత పత్రాలను తీసుకొని గిరిపుత్రిక కల్యాణం పథకానికి దరఖాస్తు చేసుకుంటే జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి పరిశీలించి నగదు మంజూరు చేస్తారు.

పథకం ఉన్న విషయమే తెలియదు

గిరిపుత్రిక కల్యాణ పథకం ఉన్న విషయమే ఇప్పటివరకు మాకు తెలియదు. మాగ్రామాల్లో చాలామంది ఎస్టీలకు పెళ్లిళ్లు జరిగాయి. ఎవరికి కూడా ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రోత్సాహం అందలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎస్టీలు ఉన్న గ్రామాలకు వచ్చి సమావేశాలు ద్వారా పథకం పై అవగాహన కల్పించాలి.

-మునెయ్య, గిరిజనుడు

సీకేపై హత్యాయత్నం కేసు 21కు వాయిదా

చిత్తూరు అర్బన్: చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబుపై జరిగిన హత్యాయత్నం కేసు విచారణను ఆగస్టు 21 వ తేదీకు వాయిదా వేస్తూ స్థానిక 9వ జిల్లా అదనపు సెషన్స్ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. 2007లో సీకేపై జరిగిన మందుపాతర దాడి కేసు విచారణలో భాగంగా నిందితులుగా ఉన్న ప్రవీణ్ తదితరులు సోమవారం న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. తదుపరి విచారణను వాయిదా వేస్తూ న్యాయమూర్తి కపర్ది ఆదేశాలు జారీ చేశారు.

సరోజమ్మ సేవలు మరువలేనివి



సరోజమ్మను సత్కరిస్తున్న ఎఫ్‌ఆర్వోలు

చిత్తూరు(కార్పొరేషన్): అటవీశాఖ పశ్చిమ డివిజన్ డీఎఫ్‌వో కార్యాలయ సబార్డినేటర్ సరోజమ్మ సేవలు మరువలేనివని చిత్తూరు ఎఫ్‌ఆర్వో మాధవరావు, విశ్రాంత ఎఫ్‌ఆర్వో నారాయణస్వామి అన్నారు. సోమవారం సాయంత్రం ఎఫ్‌ఆర్వో కార్యాలయంలో నిర్వహించిన ఆమె పదవీ విరమణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం ఆమెను దుశ్శాలువాలతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. కుప్పం ఎఫ్‌ఆర్వో కాళప్ప నాయుడు, ఈస్ట్ ఎఫ్‌ఆర్వో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఈదలవెంకటాచలం నాయుడు

చిత్తూరు(కార్పొరేషన్): ఎన్నికల సమయంలో సీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శాంతియుత ఉద్యమనేత ఈదల వెంకటాచలం నాయుడు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. రైతురుణాల మాఫీకోసం రూ.87 వేల కోట్లు, డ్వాక్రా రుణా మాఫీ కోసం రూ.24 వేల కోట్లు మంజూరు చేస్తామని తీరా అధికారంలోకి వచ్చాక తీర్చకపోవడం బాధాకరమన్నారు. వెంకటాచలంనాయుడి నిరసనకు వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం నగర అధ్యక్షుడు జ్ఞానజగదీష్ మద్దతు పలికారు.

మా స్కూల్ తెరిపించండి సారూ..

- డీఈఓ కార్యాలయం వద్ద చిన్నారుల నిరసన



విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న చిన్నారులు

చిత్తూరు ఎడ్యుకేషన్: మాస్కూల్ తెరిపించండి సారూ అంటూ గుర్రంకొండ మండలంలోని రామాపురం గ్రామం వంకాయల వారిపల్లెలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిరసన తెలిపారు. ఆ విద్యార్థుల తల్లిదండ్రులు ఇన్‌చార్జి డీఈఓ శామ్యూల్‌తో మాట్లాడుతూ కరువుతో అల్లాడుతున్న తమ గ్రామంలో పాఠశాలను మూసివేయడంతో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. 1993లో తమ గ్రామంలో స్థాపించిన పాఠశాలను ప్రస్తుతం మూసివేయడం దారుణమన్నారు. తమ గ్రామంలోని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గు మాత్రం ఉన్నప్పటికీ మూసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఇన్‌చార్జి డీఈఓ వారితో మాట్లాడుతూ మూసివేసిన పాఠశాలలను తెరిపించే అధికారం తనకు లేదని, గ్రామస్తుల విన్నపాన్ని ప్రభుత్వానికి పంపి వారి ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు చైతన్యరెడ్డి, కిరణ్, మోహన్ పాల్గొన్నారు.

పాత బస్టాండు కాంప్లెక్స్ తొలగింపు



దుకాణాలు ఖాళీ చేయిస్తున్న కార్పొరేషన్ అధికారులు

చిత్తూరు (అర్బన్): చిత్తూరు నగరంలోని పాత మునిసిపల్ బస్టాండులో ఉన్న వాణిజ్య సముదాయాన్ని కార్పొరేషన్ అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. సోమవారం పట్టణ ప్రణాళిక అధికారి నాగేంద్ర ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ సిబ్బంది బస్టాండులో ఉన్న దుకాణ నిర్వాహకులతో మాట్లాడారు. ఇక్కడ రూ.38 కోట్ల వ్యయంతో కొత్తగా మళ్లీ బిజినెస్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు, పాలకవర్గం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఉన్న భవనాన్ని నేలమట్టం చేస్తున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం



ర్యాలీని ప్రారంభిస్తున్న చిత్తూరు మేయర్, డీఎంఅండ్‌హెచ్‌ఓ తదితరులు

చిత్తూరు అర్బన్: మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌ను పిల్లలకు వేయించడం ద్వారా పలు ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని చిత్తూరు మేయర్ హేమలత పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ విజయగౌరి, మేయర్ కలిసి ర్యాలీను ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ ప్రాణాంతమైక తట్టు, మశూచి వ్యాధుల బారి నుంచి పిల్లల్ని కాపాడుకోవడానికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పకుండా వేయించాలన్నారు. ఈ ర్యాలీ స్థానిక గాంధీ విగ్రహం వరకు నిర్వహించి, ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర సంయుక్త సంచాలకులు విజయలక్ష్మి, డీసీహెచ్ఎస్ డాక్టర్ సరళమ్మ, కార్పొరేషన్ డెప్యూటీ మేయర్ సుబ్రమణ్యం, వైద్యాధికారులు రామనారాయణరెడ్డి, సుదర్శన్, జానకి తదితరులు పాల్గొన్నారు.

గుడిపాలలో..

గుడిపాల: తట్టువ్యాధి నివారణకు రూబెల్లా టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని గుడిపాల ప్రాథమిక వైద్యాధికారి లావణ్య తెలిపారు. సోమవారం గుడిపాల నరహరిపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థులచే మండలకేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

వెండితెర తెలుగు/తమిళం



శ్రీగురునాథ	– ఫిదా
రాఘవ	– దువ్వాడ జగన్నాథమ్
దేవి	– నిన్నుకోరి
విజయలక్ష్మి	– గౌతమ్‌నంద
చాణుక్య	– విక్రమ్ వేద (తమిళం)
ఎంఎస్‌ఆర్	– వాసుకి
ఆనంద	– దండుపాళ్యం–2
వెంకటేశ్వర	– నిబునర్ (త)

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో పాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కింది వాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు – ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం – తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై – తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో 'ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్'కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీ కృష్ణదేవరాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. 'మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని' ప్రారంభించిన వారెవరు?
1) రెండో చార్లెస్
2) రెండో జేమ్స్ 3) ఐదో కింగ్ జార్జి
4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కింది వారిలో 'బొబ్బిలి యుద్ధం'తో సంబంధం లేని వారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి. మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్ దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ–ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి 5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూనా
3) వార్ధా 4) ఢిల్లీ

19. 'రాజసౌధముల నగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్. మేల్కోటే

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పు సుల్తాన్
3) నిజాం అలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమ సమయంలో, 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్
2) ఆంధ్రా బ్యాంక్ 3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆదోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. 'స్వరాజ్' అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. 'యంగ్ బెంగాల్ ఉద్యమం' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కింది వారిలో 'మహర్షి' అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ
2) బులుసు సాంబమూర్తి
3) సి. రాజగోపాలాచారి
4) సి.ఆర్. దాస్

27. 'బెంగాల్ టైగర్' అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్
2) లార్డ్ కారన్‌వాలిస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్ దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో 'విప్లవాల కేంద్రం' అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. 'షాబందర్' అధికారి విధి?
1) అంతఃపుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విషయాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలి వెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ 'అమృతబజార్' పత్రికను ఎక్కడ నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి
2) బెంటింక్ నిధి 3) మెట్కాఫ్ నిధి
4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే..?
1) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాల వారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) యానాం – ఫ్రెంచ్
2) గోవా – పోర్చుగీసు
3) పులికాట్ – డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి. రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటెన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం. ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్ లోడి 4) ఇబ్రహీం లోడి

40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ 'దివ్యజ్ఞాన సమాజ ప్రతిని ధురాలి'గా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. 'పాలేరు' అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం
4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు
2) డచ్చివారు 3) బ్రిటిషర్లు
4) ఫ్రెంచ్‌వారు

44. కింది వాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ – బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక – అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయనం కేంద్రం – అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల స్థాపన – డబ్ల్యు.సి. బెనర్జీ

45. పోర్చుగీసువారితో పాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యూజినాట్స్
2) ప్యూరిటన్లు 3) టాబరెట్లు
4) జెస్యూట్లు

46. మైఖేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడ
2) బెంగాలీ
3) పంజాబీ
4) ఒరియా

47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు
4) షాజహాన్

48. 'అమర్ సోనార్ బంగ్లా...' గీతాన్ని రాసిన వారెవరు?
1) మైఖేల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న 'ఇండియన్ హౌస్' ఎవరి కార్యాలయం పేరు ?
1) ఎస్.ఎ. డాంగే 2) వి.డి. సావర్కర్
3) దాదాభాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో 'ముస్లిం లీగ్' వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. 'కలకత్తా చీకటి గది' ఉదంతంనాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వన్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కింది వాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ – 1940
2) సేనాపతి బాపట్ – అభినవ భారత్
3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య – పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సేమాక్ డోనాల్డ్
2) లాయిడ్ జార్జి 3) గ్లాడ్‌స్టోన్
4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4	2) 3	3) 1	4) 1	5) 4
6) 2	7) 1	8) 2	9) 1	10) 2
11) 3	12) 3	13) 3	14) 4	15) 4
16) 2	17) 4	18) 4	19) 4	20) 3
21) 2	22) 3	23) 4	24) 1	25) 1
26) 2	27) 4	28) 3	29) 2	30) 2
31) 4	32) 3	33) 1	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 3	40) 1
41) 2	42) 4	43) 1	44) 4	45) 4
46) 2	47) 3	48) 4	49) 4	50) 2
51) 4	52) 4	53) 1	54) 2	55) 2

What is the average speed of..



B. Ravipal Reddy
Director, SIGMA, Hyderabad.

TIME AND DISTANCE

"Time and Distance" is important topic for bank exams and other competitive exams. Here formulas, units and unit's conversion are important topics.

1. Formulas

The sound system in cinema theatre is 'DTS'. It is very is to remember.

D = T × S

$T = \frac{D}{S}$; $S = \frac{D}{T}$

D- Distance; T- Time, S-Speed

2. Units

If Distance in km and Time in hours then Speed should be in: km/hr

If Distance in meters and Time in sec. then Speed should be in: m/sec

3. Units conversion

1 km = 1000 m

1 hr = 3600 sec

To convert speed from km/hr to m/sec, multiply by $\frac{5}{18}$

To convert speed from m/sec to km/hr, multiply by $\frac{18}{5}$

4. If a person travelled two equal distances at 'x' km/hr and 'y' km/hr, then his average speed $= \frac{2xy}{x+y}$

5. If a person travelled three equal distances at 'x' km/hr, 'y' km/hr and 'z' km/hr, then his average speed $= \frac{3xyz}{xy+yz+zx}$

6. If a person travelled two or more than two equal or unequal distances with different speeds, then his average speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$

7. If two persons A and B start at the same time from two points P and Q towards each other and after crossing they take T_1 and T_2 hours in reaching Q and P respectively, then

A's Speed : B's Speed $= \sqrt{T_2} : \sqrt{T_1}$

8. If the time taken is constant, the distance travelled is proportional to the speed, that is, more the speed more the distance travelled in the same time.

9. If the speed is constant, the distance travelled is proportional to the time taken, that is, more the distance travelled, more the time taken at the same speed.

10. If the distance travelled is constant, the speed is inversely proportional to the time taken, that is , more the speed, less the time taken for the same distance travelled.

EXAMPLES

1. A car covers a distance of 816 km in 12 hours. What is the speed of the car?

1) 60 km/hr 2) 62 km/hr
3) 64 km/hr 4) Can't be determined
5) None of these

Sol: Speed $= \frac{816}{12}$ =68 km/ hr *Ans: 5*

BANK POs, Clerks Special
Quantitative Aptitude

2. A car travels a distance of 75 km at the speed of 25 km/hr. It covers the next 25 km of its journey at the speed of 5 km/hr and the last 50 km of its journey at the speed of 25 km/hr. What is the average speed of the car?

1) 40 km/hr 2) 25 km/hr
3) 15 km/hr 4) 12.5 km/hr
5) None of these

Sol: Time taken to cover first 75 km of distance $= \frac{75}{25} = 3$ hrs

Time taken to cover next 25 km of distance $= \frac{25}{5} = 5$ hrs

Time taken to cover last 50 km of its journey $= \frac{50}{25} = 2$ hrs

Average Speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$

$= \frac{75+25+50}{3+5+2}$

$= \frac{150}{10} = 15$ km/hr *Ans: 3*

3. The speed of truck is $\frac{1}{3}$rd of the speed of a train. The train covers 1230 km in 5 hours. What is the speed of the truck?

1) 85 km/hr 2) 82 km/hr
3) 81 km/hr 4) 87 km/hr
5) None of these

Sol: The speed of the train

$= \frac{1230}{5} = 246$ km/hr

The speed of the truck

$= \frac{1}{3} \times 246 = 82$ km / hr *Ans: 2*

4. The average speed of a bus is 2½ times the average speed of a tractor. The tractor covers 336 km in 21 hours. How much distance will the bus cover in 12 hours?

1) 380 km 2) 440 km
3) 360 km 4) 460 km
5) None of these

Sol: The speed of the tractor

$= \frac{336}{21} = 16$ km/hr

The speed of the bus

$= \frac{5}{2} \times 16 = 40$km/hr

The bus covered distance in 12 hours = 12 × 40 = 480 km *Ans: 5*

5. A man walks at the speed of 4 km/hr and runs at the speed of 8 km/hr. How much time will the man require to cover a distance of 24 km, if he completes half of his journey (12 km) walking and half of his journey running?

1) 3 hours 2) 6 hours
3) 12 hours 4) 5 hours
5) None of these

Sol: The time of first half of his journey $= \frac{12}{4} = 3$ hours

The time of second half of his journey $= \frac{12}{8} = 1\frac{1}{2}$ hours

The time for total journey

$= 3 + 1\frac{1}{2} = 4\frac{1}{2}$ hours *Ans: 5*

6. What is the respective ratio between the speed of train and speed of a car, if the car covered 364 km in 7 hours and the train covered 195 km in 3 hours?

1) 5 : 4 2) 4 : 5
3) 13 : 5 4) 5 : 13
5) None of these

Sol: The required ratio

$= \frac{195}{3} : \frac{364}{7} = 65:52 = 5:4$ *Ans: 1*

7. A tourist bus covers a distance of 522 km at the speed of 58 km/hr in 11 hours. If the bus halted at a tourist spot in the middle of the journey, for how much time did it halt?

1) 30 minutes 2) 1 hour
3) 1 hr 30 minutes
4) 2 hours
5) None of these

Sol: The time for total journey (without halting) $= \frac{522}{58}$ =9 hours

The time for total journey (with halting) = 11 hours

The tourist bus halted time = 11 − 9 = 2 hours *Ans: 4*

Previous questions from different bank exams

1. The average speed of a bus is three-fifth of the average speed of a car which covers 3250 km in 65 hours. What is the average speed of the bus?

1) 30 km/hr 2) 20 km/hr
3) 35 km/hr 4) 36 km/hr
5) None of these

Sol: The average speed of the car

$= \frac{3250}{65}$ =50 km/hr

The average speed of the bus

$= \frac{3}{5} \times 50$ =30 km/hr *Ans: 1*

2. Two children A and B start running from the same points P along a circular path in opposite directions. The radius of the circular path is 14 meter. B's speed is 9 meter per minute and the two children meet each other after 4 minutes. What was A's speed in meters per minutes?

1) 12 2) 14
3) 11 4) 13
5) None of these

Sol: The circumference of the circular path

$= 2\pi r = 2 \times \frac{22}{7} \times 14 = 88$ meters

Distance covered by B = T× S = 4 × 9 = 36 meters

Remaining path to covered by A = 88 − 36 = 52 meter

So, A covers the distance 52 meter in 4 minutes

A's speed $= \frac{52}{4} = 13$m/min. *Ans: 4*

3. A car travels a distance of 45 km at the speed of 15 km/hr. It covers the next 50 km of its journey at the speed of 25 km/hr and the last 25 km of its journey at the speed of 10 km/hr. What is the average speed of the car?

1) 40 km/hr 2) 24 km/hr
3) 15 km/hr 4) 18 km/hr
5) None of these

Sol: Time for first 45 km $= \frac{45}{15} = 3$hrs

Time for next 50 km $= \frac{50}{25} = 2$ hrs

Time for last 25 km $= \frac{25}{10} = 2.5$hrs

The average speed:

$= \frac{\text{Total distance}}{\text{Total Time}}$

$\frac{45+50+25}{3+2+2.5} = \frac{120}{7.5} = 16$ km/hr *Ans: 5*

4. A car reached Raipur from Somgarh in 35 minutes with an average speed of 69 km/hr. If the average speed is increased by 36 km/hr, how much time will it take to cover the same distance?

1) 24 min. 2) 27 min.
3) 23 min. 4) 29 min.
5) None of these

Sol: Speed = 69 km/hr

Time = 35 minutes $= \frac{35}{60}$ hours

Distance $= \frac{35}{60} \times 69$ km/hr

Second case Speed = 69 + 36 = 105 km/hr

Second case time

$= \frac{35}{60} \times 69 \times \frac{1}{105} = \frac{23}{60} = 23$ minutes *Ans: 3*

5. A person travelled from his house to office at 15 km/hr and office to house at 60 km/hr. The time for total journey is 30 minutes. Then find the distance between house and office?

1) 6 km 2) 12 km
3) 18 km 4) 24 km
5) None of these

Sol: His average speed

$= \frac{2 \times 15 \times 60}{15+60}$

$= \frac{1800}{75} = 24$ km/hr

Time = 30 minutes = ½ hr

Total distance (house to office and office to house) = ½ × 24 = 12 km

The distance between house and office $= \frac{12}{2} = 6$ km. *Ans: 1*

6. A person travelled from house to office at 3 km/hr and reached his office 9 minutes late, next day he travelled from house to office at 4 km/hr and reached 6 minutes early. Find the distance between house and office?

1) 3 km 2) 5 km
3) 4 km 4) 3 ½ km
5) None of these

Sol: 1st day:

Let Distance = x km

Speed = 3 km/hr

Time = $\frac{x}{3}$ hrs

2nd day:

Distance = x km

Speed = 4 km/hr

Time = $\frac{x}{4}$ hrs

The time difference in 2 days = 9 + 6 = 15 minutes

$= \frac{15}{60}$ hrs = ¼ hrs

According to the question

$\frac{x}{3} - \frac{x}{4} = \frac{1}{4}$

$4x - 3x = 3$

$x = 3$ km *Ans: 1*

పూరించండి

కింద ఉన్న జంతువుల పేర్లు వాటికి ఎదురుగా ఉన్న ఖాళీలలో పూరించండి



దారి చూపండి..!



ఔనా!


మన కనురెప్పలపై సగటున 550 వెంట్రుకలు ఉంటాయి


ప్రాచీన ఈజిప్టులో పిల్లిని ప్రమాదవశాత్తూ చంపినా ఉరిశిక్ష విధించేవారు


చదరంగం పుట్టింది మనదేశంలోనే. కాలక్రమంలో విశ్వమంతా వ్యాపిచెందింది.


ప్రపంచవ్యాప్తంగా అపరిశుభ్ర నీటి కారణంగా ఏటా 34 లక్షల మంది మరణిస్తున్నారు

నాన్నా చెప్పవా?


రాబీస్ వ్యాధి కుక్కలు కరిస్తేనే వస్తుందా?




లూయిపాశ్చర్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1885లో రాబీస్ వ్యాధికి టీకా మందుని కనిపెట్టడానికి ముందు ఈ ప్రపంచాన్ని గడగడలాడించిన వ్యాధుల్లో రాబీస్ ఎన్సిఫిలిటీస్ వ్యాధి కూడా ఒకటి. ఇది ఒకానొక వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్ని కలిగి ఉండే కుక్కలు మనుషులను కరిచినప్పుడు, కొరికినప్పుడు అయిన గాయాల ద్వారా వ్యాధికి సంబంధించిన వైరస్లు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆ తరువాత గాయం ఉన్న చోట ఉండే నాడీకణాల ద్వారా కేంద్ర నాడీమండలంలోకి చేరుకుని, శరీరంలోని అన్ని నాడుల్లోకి వైరస్ వ్యాపిస్తుంది. ఆ తరువాత దాదాపుగా మన శరీరంలోని ప్రతి అవయవం పైన వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యాధి ఎంత కాలానికి మొదలవుతుంది అనేది కుక్క కరిచిన ప్రదేశంపై ఆధారపడి ఉన్నప్పటికి సాధారణంగా 8 వారాలలో వ్యాధి లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. కుక్క కరిచిన చోట నొప్పి, దురదతో మొదలై క్రమక్రమంగా తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి పలు దశలను దాటి, వివిధ రకాల మానసిక వైకల్యాలు, భయాలు మొదలవుతాయి. ముఖ్యంగా రాబీస్ వ్యాధి వచ్చిన వ్యక్తులు నీరన్నా, నీటి చప్పుడన్నా హడలిపోతారు. వ్యాధి బాగా ముదిరాక గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యవస్థకు పక్షపాతం వచ్చి వ్యాధిగ్రస్తుడు చనిపోతాడు. రాబీస్ వ్యాధి కుక్కల ద్వారానే కాక కోతులు, గబ్బిలాలు, రకూన్స్, నక్కలు, తోడేళ్లు, ముంగిసలు, ఇంకా ఇతర మాంసాహార వన్య ప్రాణుల ద్వారా కూడా మనుషులకు సంక్రమించవచ్చు. ఇలాంటి జంతువులు ఏవి కొరికినా వాటి ద్వారా కూడా రాబీస్వ్యాధి వచ్చే అవకాశం టుంది. అయితే పాములు, తాబేళ్లు, ఉడుతలు, కుందేళ్లు, తేనెటీగలు, పక్షులు వంటి కొన్ని జంతువులు మాత్రం రాబీస్ వ్యాధికారక క్రిమి వాహకాలుగా ఉండవు.

జవాబులు: Ans: gobbler, goose, hen, rooster, duck

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి.




పక్కన ఉన్న నాలుగు నీడల్లో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి.




బొమ్మను గీయండి - రంగులు వేయండి

కింద ఉన్న బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి. రంగులు వేయండి.



చుక్కలు కలపండి - రంగులు వేయండి





వెంకన్న సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



వెంకన్న ఆలయంలో జస్టిస్ చౌహాన్ తదితరులు

నారాయణవనం: స్థానిక కల్యాణ వేంకటేశ్వరస్వామిని సోమవారం రాత్రి సుప్రీంకోర్టు న్యాయమూర్తి చౌహాన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ షరాబు గోవిందస్వామి, ప్రధాన అర్చకులు శ్రీధరభట్టాచార్యులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మావతీ అమ్మవారి సన్నిధిలో ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదాలను అందజేశారు. జస్టిస్ చౌహాన్‌తో పాటు ప్రముఖ జ్యోతిష్యులు విజయకుమార్ గురూజీ, పుత్తూరు కోర్ట్ జడ్జి లీలా వెంకటకుమార శేషాద్రి ఉన్నారు.


శ్రీవారిసేవలో తెలంగాణ హోంమంత్రి




శ్రీవారి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో నాయిని నర్సింహారెడ్డి

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని సోమవారం ఉదయం నైవేద్య విరామ సమయంలో తెలంగాణ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

● హిమశేషాశైలమా ..?







హిమాలయ పర్వతాలను తలపించేలా.. శ్రీనివాసుడు కొలువైన శేషాచల పర్వతాలు (ఏడుకొండలు) పొగమంచు సోయగంతో యాత్రికులను మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి. ఆదివారం రాత్రి కురిసిన మోస్తరు వర్షానికి కొండలపై మేఘాలు పరుచుకున్నాయి. తిరుపతిలోని అలిపిరి వద్దకు చేరుకునే ప్రతి ఒక్కరికీ కొండల్లోని పచ్చదనంతో కూడిన గోపురాలు మబ్బుల మాటున కనువిందు చేస్తున్నాయి. - ఫొటో - ఐ.సుబ్రమణ్యం, తిరుపతి

సత్తా చాటిన సైనిక పాఠశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రధాన అధ్యాపకులు, కెప్టెన్ సైమన్ జేవియర్

కలికిరి: ఒడిషా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగిన దక్షిణ మండల క్రీడా, సహ విద్యా ప్రణాళిక సమావేశం–2017లో కలికిరి సైనిక పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. దక్షిణ భారతదేశంలోని ఆరు సైనిక పాఠశాలల నుంచి విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. సబ్ జూనియర్ ఫుట్‌బాల్, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలలో కలికిరి సైనిక పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు. అలాగే జూనియర్ ఫుట్‌బాల్‌లో పరమేశ్వర్ పాశ్వాన్ ఉత్తమ ఆటగాడిగా అవార్డు సాధించాడు. విద్యార్థులు సోమవారం ఉదయం భువనేశ్వర్ నుంచి పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఉత్తమ ప్రతిభ చాటి పాఠశాల సత్తా చాటిన విద్యార్థులను పాఠశాల ప్రధాన అధ్యాపకులు, కెప్టెన్ సైమన్ జేవియర్ అభినందించి, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఫుట్‌బాల్ కోచ్ శ్రీధర్, షఫీ బాషాలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధాన అధ్యాపకులు వింగ్ కమాండర్ వి.ఎస్.డంగ్వాల్, పరిపాలనాధికారి స్క్వాడ్రన్ లీటర్ సుమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాఖల సమన్వయంతో స్వాతంత్య్ర సంబరాలు

- ఆగస్టు 15కు భారీ ఏర్పాట్లు
- అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ముస్తాబు చేయండి
- అధికారుల సమీక్షలో కలెక్టర్ ప్రద్యుమ్న



స్వాతంత్య్ర దిన వేడుకలు నిర్వహించనున్న తారకరామా స్టేడియాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

తిరుపతి తుడా: తిరుపతి వేదికగా తొలిసారి స్వాతంత్య్ర దినోత్సవ రాష్ట్రస్థాయి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పీఎస్. ప్రద్యుమ్న వెల్లడించారు. తుడా కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆగస్టు 15 ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో రాష్ట్రస్థాయి సంబరాలను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేయనున్నట్టు చెప్పారు. జిల్లా, తిరుపతిలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేసుకోవాల్సిన బాధ్యత ఆయా శాఖలదేనని ఆదేశించారు. అధికారులు సకాలంలో నిర్దేశించిన పనులను పూర్తి చేయాలన్నారు. దాదాపు 8వేల మంది హాజరయ్యేలా సభ వుంటుందన్నారు. వీవీఐపీలు, వీఐపీలు చాలామంది వేడుకలకు హాజరు కానున్న నేపథ్యంలో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయాలన్నారు. తారకరామా స్టేడియంలో ప్రజలు కూర్చుని వేడుకలు తిలకించేందుకు తాత్కాలిక వేదికలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పకడ్బందీగా సభ, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్టేడియంతో పాటు ప్రధాన రోడ్లు, ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయాలని, వివిధ శకటాలను ప్రదర్శించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ప్రణాళికా బద్ధంగా ఉండాలన్నారు. నగరంలోని టీటీడీ వసతి సముదాయాలతో పాటు ప్రైవేటు హోటల్స్‌లోని గదులను అందుబాటులో ఉంచాలన్నారు. నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. స్వాతంత్య్ర వేడుకలకు హాజరయ్యే విద్యార్థులకు టీషర్టులను జాతీయ రం గుల్లో అందించేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పా రు. సభావేదిక వద్ద వాటర్ ప్రూఫ్ షామియానాలు వేయాలన్నారు. తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌరసరఫరాల శాఖ కమిషనర్ వెంకటేశ్వర్, ప్రొటోకాల్ విభాగం సంయుక్త కార్యదర్శి అశోక్‌బాబు, తిరుపతి అర్బన్ ఎస్పీ మొహంతి, సబ్ కలెక్టర్ నిశాంత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ –2 చంద్రమౌళి, ఆర్‌అండ్‌బీ సీఈ హరినాథ్, జిల్లా పరిశ్రమల అధికారి అనిల్ కుమార్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి విజయగౌరి, తుడా సెక్రటరీ మాధవీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

తిరుపతి స్పోర్ట్స్ : రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి తిరుపతిలో నిర్వహించనున్న స్వాతంత్య్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న సోమవారం పరిశీలించారు. ఈ వేడుకల నిర్వహణ కోసం జిల్లా అధికారులు ఎస్వీ యూనివర్సిటీ క్రీడా మైదానాన్ని ఎంపిక చేశారు. తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతి, సబ్‌కలెక్టర్ నిషాంత్‌తో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులు క్రీడామైదానాన్ని సందర్శించారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి పుణ్యక్షేత్రంలో మొట్టమొదటిసారిగా స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. వర్సిటీ క్రీడామైదానంలో జరిగే ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారని, అలాగే రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రులు సహా పలువురు వీఐపీలు హాజరవుతారన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు వేడుకలను తిలకించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు.

వెంగమాంబ సాహిత్యంలో ఆధ్యాత్మిక శక్తి తరంగాలు



సాహితీ సదస్సులో ప్రసంగిస్తున్న ఆచార్య కేజే.కృష్ణమూర్తి

తిరుపతి కల్చరల్: శ్రీవారి భక్తురాలైన వెంగమాంబ తన సాహిత్యం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక శక్తి తరంగాలను వ్యాప్తి చేశారని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వాఙ్మయ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆచార్య కేజే.కృష్ణమూర్తి తెలిపారు. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో వెంగమాంబ 200వ వర్ధంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ వెంగమాంబ జనరంజక రచనలు చేశారని తెలిపారు. ఆమె మొత్తం 18 రచనలు చేయగా ఇందులో శ్రీవేంకటాచల మహత్యం గ్రంథం చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అనంతరం ఏపీకే వర్సిటీ మాజీ ఉపకులపతి, విశ్రాంతాచార్యులు పి.కుసుమకుమారి 'తరిగొండ వెంగమాంబ – శ్రీవేంకటాచల మహత్యం' అనే అంశంపై ఉపన్యసించారు. తిరుపతికి చెందిన శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఆచార్యులు ఆచార్య కె.మధుజ్యోతి, ఎస్వీ ఓరియంటల్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ ఐ.భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.



సుందర..మందిర..!

తిరుపతి కల్చరల్: శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలకు ఇస్కాన్ మందిరం ముస్తాబవుతోంది. ఈ నెల 15న శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఇస్కాన్ మందిరంలో మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రంగులు అద్ది సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. మందిరం ఆవరణలో దేవతా మూర్తుల ప్రతిమలకు ఆకర్షిణీయమైన రంగులు వేస్తున్నారు. టీటీడీ క్రీడామైదానంలో భారీ షెడ్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక క్యూలు, మెట్లు ఏర్పాటు చేశారు. కోల్‌కత్తాకు చెందిన ప్రత్యేక కళాకారుల బృందాన్ని రప్పించి ఫైబర్‌తో కళాత్మకమైన రీతిలో శ్రీకృష్ణుడు, గోపికలు, రాధా, రుక్మిణిలతో కూడిన బొమ్మల ప్రతిమలను రూపొందించే చర్యలు చేపట్టారు. రెండు నెలలుగా ఈ బొమ్మల తయారీలో పది మంది కళాకారులు నిమగ్నమయ్యారు.






ఇస్కాన్‌లోని గరుడ విగ్రహానికి రంగులు అద్దుతున్న కళాకారులు

3 నుంచి ఊంజల్ మహోత్సవం IVలో

అబ్బురం..దశావతార దర్శనం

తిరుమల నాదనీరాజనం వేదికపై సోమవారం భరతనాట్య ప్రదర్శన అబ్బురంగా సాగింది. దీప్తి హత్వారా బృందం చూడచక్కని హావభావాలతో నర్తించి ఆకట్టుకున్నారు. IVలో



సాక్షి తిరుపతి సిటీ

www.sakshi.com

మంగళవారం 1-8-2017

మట్టిలో మణులు

- కూలీల నుంచి బెడ్‌సైడ్ అసిస్టెంట్ల వరకు
- ప్రతిభతో ప్రగతి సాధించిన యువతులు
- ఉపాధి కల్పిస్తున్న మహిళా ప్రాంగణం

వారందరూ మట్టి పనులు చేసే కూలీలు. కానీ ఇప్పుడు రోగుల ఆరోగ్యాన్ని కుదుటపరిచే సేవకుల య్యారు. అవకాశాన్ని అందిపుచ్చుకుని సాధన చేశారు. ప్రతిభ సాధించి ప్రగతి వైపు దూసుకు పోతున్నారు. మట్టిలో ఉన్న మహిళలను మణులుగా మలిచే బాధ్యతను తిరుపతి మహిళా ప్రాంగణం తీసుకుంది. దీనికి ప్రగతి స్వచ్ఛంద సంస్థ సహకారం అందించింది. ఫలితంగా వారు కూలీల నుంచి బెడ్‌సైడ్ నర్సులుగా, టెక్నీషియన్స్‌గా ఉద్యోగాలు సాధించి.. ఆదర్శంగా నిలిచారు.



ఈఈజీ టెక్నీషియన్లుగా, బెడ్ సైడ్ అసిస్టెంట్లుగా రాణిస్తున్న మహిళలు

తిరుపతి ఎడ్యుకేషన్: మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులు చేసుకుంటున్న మహిళలను ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రామచంద్రయ్య, శిరీష గుర్తించారు. తిరుపతిలోని మహిళా ప్రాంగణం అందించే శిక్షణ, కల్పించే వసతులను వారికి వివరించారు. రేణిగుంట మండలం, అన్నాస్వామిపల్లికి చెందిన అముద, భవాని, మహబూబ, ఏర్పేడు మండలానికి చెందిన

మిగతా IIలో

కుటుంబానికి ఆసరా

మాది ఏర్పేడు మండలం, మునిలిపేడు గ్రామం. నాన్న టి.సుబ్బరాయులు, అమ్మ టి.వెంకమ్మ. వారు వ్యవసాయ కూలీలుగా ఉండేవారు. నేను ఒకటే కూతుర్ని. అమ్మానాన్న పడుతున్న కష్టం చూడలేక, పదో తరగతితో చదువు మానేశాను. తరువాత కూలీగా మారాను. అంగన్‌వాడీ టీచర్ అమ్ములు చెప్పడంతో మహిళా ప్రాంగణంలో బెడ్ సైడ్ నర్సింగ్ శిక్షణ తీసుకున్నా. ఇప్పుడు బెడ్‌సైడ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నా.

– కామేశ్వరి

లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టండి


తిరుపతి తుడా: నగరంలోని లోతట్టు ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించాలని నగర పాలక కమిషనర్ సీహెచ్ హరికిరణ్ ఆదేశించారు. సోమవారం తెల్లవారు జామున కురిసిన వర్షం కారణంగా నగరంలోని లోతట్టు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. డీఆర్ మహల్ రోడ్డు, వెస్ట్ చర్చి కూడలిలోని రైల్వే అండర్ బ్రిడ్జి కింద

మిగతా IIలో



రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కమిషనర్ పరిశీలన

తిరుచానూరు
(శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం)



సోమవారం: ఉదయం 7 గంటలకు అష్టదళపాద పద్మారాధన సేవ. **టికెట్టు:** ఒకరికి రూ. 300. లడ్డు, వడ ఇస్తారు.

బుధవారం: ప్రతినెలా మొదటి బుధవారం ఉద యం 7గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.2 వేలు. వీరికి లడ్డు, వడతోపాటు ఉత్తరీయం, జాకెట్ పీస్ ఇస్తారు.

గురువారం: ఉదయం 7.30 గంటలకు తిరుప్పావడ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.600. వీరికి లడ్డు, వడ, దోశ, అప్పం, జిలేబి, మురుకు ప్రసాదంగా ఇస్తారు.

శుక్రవారం: ఉదయం 5.30 గంటలకు అమ్మవారి మూలమూర్తికి అభిషేకం జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.400. లడ్డు ఇస్తారు.

వస్త్రాలంకరణ సేవ
ప్రతి శుక్రవారమూ తెల్లవారుజాము ఉదయం 5.30 గంటలకు జరిగే అభిషేకంలోనే వస్త్రాలంకరణ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఇద్దరికి రూ.10వేలు. వీరికి లడ్డు, వడ, ఉత్తరీయం, జాకెట్‌ను బహుమతిగా ఇస్తారు.

లక్ష్మీపూజ
ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు లక్ష్మీపూజ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.116. జాకెట్ పీస్ ఇస్తారు.

సహస్రదీపాలంకరణ సేవ
ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ఆస్థాన మండపంలో జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.516

శనివారం : ఉదయం 7 గంటలకు సామవేద పుష్పాంజలి సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.300. ప్రసాదంగా లడ్డు, వడ ఇస్తారు.

కల్యాణోత్సవం
ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.500. వీరికి ఉత్తరీయం, జాకెట్ పీస్, లడ్డు, వడ బహుమానంగా ఇస్తారు.

కుంకుమార్చన సేవ
ప్రతిరోజూ (రద్దీ సమయంలో మినహాయిస్తే) ఈసేవ జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.200. వీరికి రెండు లడ్డూలు ఇస్తారు.

ఊంజల్ సేవ
శుక్రవారం మినహా రోజూ సాయంత్రం 5 గంటలకు ఊంజల్ సేవ జరుగుతుంది. రూ.116 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

సుప్రభాత సేవ
ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు, శుక్రవారం తెల్లవారుజాము 3.30 గంటలకు ఈ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

ఏకాంత సేవ
ప్రతి రోజూ రాత్రి 8.45 గంటలు, శుక్రవారం రాత్రి 9.15 గంటలకు ఏకాంత సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

సహస్రనామ, నిత్యార్చన సేవ
ప్రతి రోజూ ఉదయం 5.20 గంటలకు, శుక్రవారం 4 గంటలకు సహస్రనామ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25
ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు, శుక్రవారం 4.30 గంటలకు నిత్యార్చన సేవ జరుగుతుంది. రూ.25 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు


పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


సమాచారశాఖ కమిషనర్ వెంకటేశ్వర్లు


ఓఎన్‌జీసీ చైర్మన్, తదితరులు

తిరుమల శ్రీవారిని సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో తెలంగాణ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర సమాచారశాఖ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఓఎన్‌జీసీ చైర్మన్ సువర్ణ ఆనంద్ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.
– సాక్షి, తిరుమల

మట్టిలో మణులు

▶ Iవ పేజీ తరువాయి

కామేశ్వరి, కోమల, ఇందుమతి అక్కడ చేరారు. వారికి మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ కె.ప్రమీల స్విమ్స్ స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి సహకారం తోడవడంతో కూలీల జీవితాల్లో వెలుగులు నిండాయి.

వారితోనే 'ప్రగతి'

రేణిగుంట మండలం, అన్నాస్వామిపల్లికి చెందిన తాపిమేస్త్రి కె.మోహన్, కె.కళావతి దంపతుల కుమార్తె కె.అముద, కె.గోవిందరాజులు, కె.ఈశ్వరీ దంపతుల కుమార్తె కె.భవాని, పి.ఖాదర్ బాషా, పి.షంషాది దంపతుల కుమార్తె పి.మహబూబ. కూలి పనులకు వెళ్తే గాని నోటిలో ముద్ద దిగని పరిస్థితి వీరిది. ఇంచుమించు వీరందరిది ఒకే వయసు, కూలి పనులతో వచ్చే సంపాదనతో కుటుంబాలు గడవాలి. దీంతో పదవ తరగతితోనే ఫుల్‌స్టాప్ పెట్టారు. అప్పుడప్పుడు కూలి పనులకు వెళ్తుండేవారు. గ్రామాల్లో కోలాటం నేర్పించే ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రామచంద్రయ్య వారిని గమనించారు. వారికి అవగాహన కల్పించి, తల్లిదండ్రులను ఒప్పించారు. అంతవరకు కూతుళ్లను బయటకు పంపించని తల్లిదండ్రులు ధైర్యం చేసి తిరుపతిలోని మహిళా ప్రాంగణంలోకి పంపించారు. నాలుగున్నర నెలల్లో శిక్షణ ముగించుకున్నారు. మహిళా ప్రాంగణం సిబ్బంది సహకారంతో సాయిసుధ ఆస్పత్రిలో ప్రాక్టికల్‌గా శిక్షణ తీసుకున్నారు. తిరుపతి ఓల్డ్ మెటర్నటీ రోడ్డులోని పద్మావతి మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో అముద, భవానీలు ఈఈజీ టెక్నీషియన్లుగా, మహబూబ బెడ్ సైడ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.
– కె.అముద, కె.భవాని, పి.మహబూబ

బెడ్ సైట్ అసిస్టెంట్‌గా..

మాది ఏర్పేడు మండలం, బండారుపల్లి. నాన్న ఎల్.మునిచంద్ర, అమ్మ సుజాత. అమ్మానాన్నల సంపాదనతో సోదరుడిని డిప్లొమా వరకు, నన్ను పదవ తరగతి వరకు చదివించగలిగారు. ఆ తరువాత అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న మా పెద్దమ్మ పూర్ణ, ప్రగతి సంస్థ ప్రతినిధి రామచంద్రయ్య ప్రోత్సాహంతో మహిళా ప్రాంగణంలో బెడ్ సైడ్ నర్సింగ్ శిక్షణ తీసుకున్నా. ప్రస్తుతం బెడ్ సైడ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నా.
– ఎల్.కోమల

నాన్నకు సాయంగా...

మాది ఏర్పేడు మండలం, అంజిమేడు. నాన్న ఎం.చిన్న మునెయ్య, అమ్మ గంగమ్మ. వారు కూలి పనులు చేసి నన్ను పదవ తరగతి వరకు చదివించారు. తరువాత ఆగిపోయాను. ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శిరీష సూచనల మేరకు బెడ్‌సైడ్ అసిస్టెంట్ కోర్సు చేసి ఇప్పుడు ఉద్యోగం చేస్తున్నా. అన్నయ్య బీకామ్ వరకు చదివి ఉద్యోగం కోసం అన్వేషిస్తున్నాడు. నేనేమో ఇప్పుడు ఉద్యోగం చేస్తూ ఇంట్లో నాన్నకు సాయంగా ఉంటున్నా.
– ఎం.ఇందుమతి

కాణిపాకంలో సేవల వివరాలు



సమయం	సేవ
4 నుంచి 5 వరకు	సుప్రభాతము, బిందు తీర్థం
5 నుంచి 5.30 వరకు	నిజ రూపదర్శనం
5.30 నుంచి 6 వరకు	ప్రత్యేక అభిషేకం
6 నుంచి 7.30 వరకు	సర్వదర్శనం
7.30 నుంచి 8 వరకు	క్షీరాభిషేకం
8 నుంచి 9 వరకు	సర్వదర్శనం
9 నుంచి 10 వరకు	ప్రత్యేక అభిషేకం
10 నుంచి 11 వరకు	సర్వదర్శనం
11 నుంచి 12 వరకు	ప్రత్యేక అభిషేకం
12 నుంచి సా॥ 4.30 వరకు	సర్వదర్శనం
సా॥4.30 నుంచి 5 వరకు	నిజరూపదర్శనం
5 నుంచి 5.30 వరకు	ప్రమాణాలు
5.30 నుంచి 5.45 వరకు	ఆలయ శుభ్రత
5.45 నుంచి 6.15 వరకు	క్షీరాభిషేకం
6.15 నుంచి 6.45 వరకు	మహాహారతి
6.45 నుంచి రాత్రి 9.30 వరకు	సర్వదర్శనం
రాత్రి 9 నుంచి 9.30 వరకు	ఏకాంత సేవ

తిరుమల సేవల వివరాలు / బుధవారం

సేవ	సంప్రదించాల్సిన సమయం	సేవా సమయం	టికెట్టు ధర	భక్తుల సంఖ్య
తోమాల సేవ	03.00	03.30	రూ.220	1
అర్చన	03.30	04.00	రూ.220	1
కల్యాణోత్సవం	10.00	12.00	రూ.1000	2
ఆర్జిత బ్రహ్మోత్సవం	12.30	14.00	రూ.200	1
డోలోత్సవం(ఊంజల్‌సేవ)	11.00	13.30	రూ.200	1
వసంతోత్సవం	13.30	15.00	రూ.300	1
సహస్ర దీపాలంకరణసేవ	17.00	17.30	రూ.200	1
ఏకాంత సేవ	(భక్తులకు అనుమతి లేదు)			



ఎనిమిది గంటల్లో శ్రీవారి దర్శనం



సాక్షి,తిరుమల: తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ తగ్గింది. సాయంత్రం 6 గంటల వరకు 54,230 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి 23 కంపార్ట్‌మెంట్లలోని సర్వదర్శనం భక్తులకు 8 గంటలు, టైంస్లాట్‌లో ప్రకారం కాలిబాట భక్తులకు రెండు గంటల సమయంలోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా ఉన్నాయి. హుండీ కానుకలు రూ.3.23 కోట్లు లభించాయి.

వైద్య సేవలు మెరుగుపడాలి


ఈఎస్‌ఐ ఆసుపత్రుల డైరెక్టర్ రమేష్‌కు వినతి పత్రం అందిస్తున్న రత్నకుమార్

తిరుపతి మెడికల్ : తిరుపతిలో ఉన్న ఈఎస్‌ఐ ఆస్పత్రిలో కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి లేబూరు రత్నకుమార్ డిమాండ్ చేశారు. ఆయన లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్, ట్రైనింగ్ కార్మికశాఖ మంత్రికి, ఆ శాఖ డైరెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుపతిలో భవన, బీడీ, ఇతర నిర్మాణ కార్మికుల కోసం చేపట్టిన వంద పడకల హాస్పిటల్ నిర్మాణం 2010లో ప్రారంభమైందన్నారు. ఏడేళ్లు పూర్తి కావస్తున్నా ఇంతవరకు అందుబాటులోకి రాలేదన్నారు. ప్రస్తుతం ఉన్న 50 పడకల ఆస్పత్రిలో ప్రతి రోజూ 400 నుంచి 500 మంది రోగులు వస్తున్నారని, దీనికి అనుబంధంగా 27 డిస్పెన్సరీలు ఉన్నా వాటిపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అక్కడ పనిచేసే డాక్టర్ల నుంచి మిగతా ఉద్యోగులు ఎప్పుడు డిస్పెన్సరీలకు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి ఉందన్నారు. అక్కడ పనిచేసే డాక్టర్లు కొన్ని సంవత్సరాలుగా హాస్పిటల్‌కు వెళ్లకుండానే లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఓ పెద్ద డాక్టర్ కార్మికులకు వైద్య సేవలు అందించకుండా తిరుపతిలో పెద్ద నర్సింగ్ హోమ్ నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నాడని తెలిపారు. ఆస్పత్రిలో మందుల కొరత తీవ్రంగా ఉన్నా పట్టించుకునే దిక్కులేదని తెలిపారు. స్విమ్స్‌కు ఉన్న రూ.7.5 కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఎంఎస్ నాయకులు దేవకిషోర్ ఉన్నారు.

లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టండి

▶ Iవ పేజీ తరువాయి

వర్షపు నీరు పెద్ద ఎత్తున చేరడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆ ప్రాంతాన్ని కమిషనర్ సందర్శించారు. వార్డుల ప్రత్యేక అధికారులు లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించాలన్నారు. కాలువల్లో పూడికతీత పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ముంపునకు గల కారణాలను అన్వేషించి తాత్కాలిక చర్యలు చేపట్టాలన్నారు. డీఆర్ మహల్‌రోడ్డు, వెస్ట్‌చర్చి కూడలిలోని రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు నిండిపోవడంపై ఆయన అధికారులను వివరణ కోరారు. మోటార్ల ద్వారా నీటిని ఎంత మేరకు తొలగిస్తున్నారని, వేగంగా నీటి తొలగింపునకు వాటి కెపాసిటీని పరిశీలించి మరింత మెరుగైన పద్ధతులు ప్రయోగించాలన్నారు.

ఓటు విలువైన ఆయుధం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

యూనివర్సిటీక్యాంపస్: ప్రజాస్వామ్యంలో ఓటు విలువైన ఆయుధమని కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. ఎస్వీ ప్రాశ్చ్య కళాశాల విద్యార్థులకు సోమవారం ఓటు హక్కుపై అవగాహన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ పాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోందన్నారు. విద్యార్థులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఆర్ఐ శివయ్య, డీటీ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

టీటీడీ క్యాటరింగ్ ఆఫీసర్‌కు సన్మానం


ఆనందయ్య దంపతులకు సన్మానిస్తున్న దృశ్యం

తిరుపతి అర్బన్: టీటీడీ పరిధిలోని తిరుపతి పద్మావతి అతిథి గృహంలో క్యాటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తూ సోమవారం ఉద్యోగ విరమణ చేసిన పొన్నా ఆనందయ్యను సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇందులో టీటీడీ అన్నదానం ప్రాజెక్ట్ డెప్యూటీ ఈవో సాగి వేణుగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆనందయ్య సేవలను కొనియాడారు. అనంతరం ఆనందయ్య దంపతులకు శాలువాలు కప్పి, శ్రీవారి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్యాటరింగ్ విభాగం అధికారులు జీఎల్ఎన్ శాస్త్రి, రెడ్డెప్ప, శ్రీరాములు పాల్గొన్నారు.

ఎస్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి


మాట్లాడుతున్న అలిపిరి సీఐ శ్రీనివాసులు

తిరుపతి మంగళం: మండలంలోని ఎస్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తిరుపతి అర్బన్ తహసీల్దార్ చంద్రమోహన్, అలిపిరి సీఐ శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లి పంచాయతీ గంగాదేవి ఎస్టీ కాలనీలో సోమవారం సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. కాలనీలో ఎంత మంది ఉన్నారు, అక్షరాస్యులు, నిరక్షరాస్యులు ఎంత మంది, రి ఉపాధి పనులపై ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్టీలకు ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. వాటి గురించి తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాలు, సబ్సిడీతో వాహనాలు, విద్య రుణాలు ఇస్తున్నారని చెప్పారు. ఏవైనా సమస్యలు ఎదురైతే పోలీసులతో పాటు రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తెలిపారు. బ్యాంక్ నంబర్లు ఇవ్వాలని అడిగితే ఇవ్వవద్దని సూచించారు. పంచాయతీ కార్యదర్శి దయాసాగర్, వీఆర్వోలు ప్రసాద్, రమేష్‌బాబు, పాల్గొన్నారు.

టీటీడీకి అనుకూలంగా కోర్టు తీర్పు

తిరుపతి లీగల్: టీటీడీకి అనుకూలంగా తిరుపతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సోమవారం తీర్పు చెప్పినట్టు తిరుపతి తిరుమల దేవస్థానం స్టాండింగ్ కౌన్సిల్ ఎల్.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. తిరుమల ఆర్‌బీసీలోని 14/153, 14/164 ఇళ్లను ఖాళీ చేయాలంటూ టీటీడీ 2004లో సివిల్ దావా వేసిందన్నారు. అదేవిధంగా ఇళ్లల్లో నివాసముంటున్న వి.శ్రీనివాసులు అనే వ్యక్తి టీటీడీపై రెండు కేసులు దాఖలు చేశారు. వాటిని పరిశీలించిన కోర్టు టీటీడీకి అనుకూలంగా తీర్పు చెప్పిందన్నారు. అదేవిధంగా శ్రీనివాసులు దాఖలు చేసిన కేసులను కొట్టి వేస్తూ తీర్పులో పేర్కొన్నారు. ఇళ్లను మూడు నెలలల్లోపు ఖాళీ చేయాలని, నష్టపరిహారం టీటీడీకి చెల్లించాలని అదేవిధంగా బాడుగలను చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

కాల్ సెంటర్ ఏడీఈగా సతీష్



తిరుపతి రూరల్ : తిరుపతి కస్టమర్ సర్వీస్ (కాల్) సెంటర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీరుగా వి.సతీష్‌ను నియమితులయ్యారు. తిరుపతి సీటీ మీటర్స్ ఏఈగా ఉన్న ఆయనకు ఏడీఈగా పదోన్నతి కల్పిస్తూ సోమవారం డిస్కం సీఎండీ హెచ్‌వై దొర ఉత్తర్వులు జారీ చేశారు. సతీష్ విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంఘం డిస్కం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మీటర్ల కోసం వచ్చే అర్జీదారులకు వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఏడీఈ సతీష్ పేర్కొన్నారు.

సీమ జిల్లాల వలసలు సీఎంకు కనపడవా..?

- తెలంగాణ విద్యార్థి సంఘం తరహాలో పోరాడాలి
- టీటీడీ పరిపాలనా భవనం వద్ద విద్యార్థుల దీక్ష ముగింపు



విద్యార్థి సంఘం దీక్షలో పాల్గొన్న మాజీ ఎంపీ చింతామోహన్, నవీన్‌కుమార్‌రెడ్డి, పురుషోత్తమరెడ్డి తదితరులు

తిరుపతి అర్బన్:

రాయలసీమ జిల్లాల్లోని పలువురు యువకులు ఉన్నత చదువులు చదువుకుని ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని, ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు కనబడడం లేదా? అని మాజీ ఎంపీ చింతామోహన్ ప్రశ్నించారు. టీటీడీతోపాటు శ్రీసిటీలోని 150 కర్మాగారాల్లో ఉపాధి అవకాశాలను రాయలసీమ నిరుద్యోగ అభ్యర్థులకే కేటాయించాలని కోరుతూ రాయలసీమ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో చింతామోహన్, జైసమైక్యాంధ్ర పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నవీన్‌కుమార్‌రెడ్డి, సీపీఎం జిల్లా నాయకుడు పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు. చింతామోహన్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీని యూపీఏ ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. దాన్ని కూడా కేంద్రం మంజూరు చేయకుండా బుట్టదాఖలు చేస్తోందని ఆరోపించారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాల్సిన ముఖ్యమంత్రి స్వలాభంతో గాలికి వదలివేశారని ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రాంతంలో పేదరికం ఎక్కువగా ఉందన్నారు. జిల్లాలోని శ్రీసిటీలో ఏర్పాటైన 150 కంపెనీ ల్లో రాయలసీమ నిరుద్యోగులకే ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు అక్కడి విద్యార్థి సంఘాలు చేపట్టిన పోరాటాల స్ఫూర్తితో రాయలసీమలోను విద్యార్థి సంఘాలు సంఘటితంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

నవీన్‌కుమార్‌రెడ్డి మా ట్లాడుతూ శ్రీవారికి ప్రపంచ వ్యాప్తంగా భక్తులు సమర్పించుకుంటున్న కోట్లాది రూపాయల కానుకలను చంద్రబాబు ప్రభుత్వం తన రాజకీయ స్వార్థానికి వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. టీటీడీలో ఉద్యోగాలను కూడా రాయలసీమ నిరుద్యోగులకు దక్కకుం డా కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. టీటీడీలో ఉద్యోగాల భర్తీని జోనల్ స్థాయిలో చేపట్టి రాయలసీమ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశా రు. సీపీఎం నాయకులు పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ టీటీడీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డాడు. కొత్త ఉద్యోగ నియామకాల్లోను సీమ నిరుద్యోగులకు అన్యాయం చేస్తే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. చివరగా విద్యార్థి నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు వెనుతుర్ల రవిశంకర్‌రెడ్డి, విద్యార్థి సంఘం నాయకులు కృష్ణారెడ్డి, శ్రీధర్, వేణుమాధవ్, వివిధ జిల్లాల నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

సంస్కృత భారతితో సంస్కృత విద్యాపీఠం ఎంఓయూ

యూనివర్సిటీ క్యాంపస్ : తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, బెంగళూరులోని సంస్కృత భారతితో పరస్పర అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకుంది. దీనికి సంబంధించిన పత్రాలపై విద్యాపీఠం రిజిస్ట్రార్ ఉమాశంకర్, సంస్కృత భారతి ప్రతినిధి జనార్దన హెగ్డే సంతకాలు చేశారు. విద్యాపీఠం వీసీ మురళీధర శర్మ మాట్లాడుతూ రెండు సంస్థలు పరస్పరం సహకరించుకొంటూ సంస్కృత అభివృద్ధికి కృషి చేస్తాయన్నారు. సంస్కృతం గ్రంథాల్లో విజ్ఞానాన్ని డిజిటలైజ్ చేసి ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు సీ.రాఘవన్, మాజీ వీసీ ఎంఎల్ఎన్ మూర్తి, డీన్ ప్రహ్లాద జోషి పాల్గొన్నారు.

కార్పొరేషన్ రద్దు చేస్తే టీడీపీ పతనమే


సమావేశంలో మాట్లాడుతున్న టి.రాజేంద్ర

తిరుపతి కల్చరల్: దళితుల సంక్షేమం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో భాగంగా ఎస్సీ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేశారని, దాన్ని రద్దు చేస్తే దళితుల తిరుగుబాటుతో టీడీపీ పతనం తప్పదని వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.రాజేంద్ర హెచ్చరించారు. వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన దళితుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ అంబేద్కర్ రాజ్యాంగ బద్ధమైన ప్రణాళికను ఏర్పాటు చేశారన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితుల పట్ల నిర్లక్ష్య వైఖరి చూపుతూ వారి అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. దళిత వ్యతిరేక విధానాలు విడనాడకపోతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. వైఎస్ఆర్‌సీపీ జిల్లా క్రమశిక్షణ సంఘం సభ్యుడు ఎంవీఎస్. మణి మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలు చేయకపోగా దళితులను దగా చేసే ప్రయత్నాలు చేపట్టడం దుర్మార్గమన్నారు. వైఎస్ఆర్‌సీపీ మహిళా విభాగం నాయకురాలు కుసుమకుమారి, పార్టీ నేతలు అరుణ్‌కుమార్, వెంకటేష్, పునీత, టి.శివకుమార్, తిరుత్తణి, వేణుగోపాల్, గీతాయాదవ్, పుష్పావతి, జైలజ, ప్రమీల, శాంతారెడ్డి, పునీత పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ విలీనం మానుకోవాలి

తిరుపతి కల్చరల్ : ఎస్సీ కార్పొరేషన్‌ను డీఆర్‌డీఏలో విలీనం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే మానుకోవాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పున్నాక సురేష్ డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ విలీనం ప్రకటనను వ్యతిరేకిస్తూ బాలాజీ కాలనీలోని జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద సోమవారం మాల మహానాడు నేతలు నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత నిరుద్యోగ యువతీ యువకులు ఆర్థికంగా, వృత్తి సాంకేతిక నైపుణ్యాల శిక్షణతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని తెలిపారు. దీన్ని ఓర్వలేక ఎస్సీ కార్పొరేషన్‌ను విలీనం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేయడం దుర్మార్గమన్నారు. ఆ ప్రకటనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మురుగ, అంబేడ్కర్ పీపుల్స్ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు, జయచంద్రయ్య, రాజమాణిక్యం, టీటీడీ ఎంప్లాయిస్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ప్రసాద్‌రావు, వెంకటరావ్, రేవతి, సాయి, బుజ్జిమ్మ, విద్యార్థి సంఘ నాయకుడు గణేష్ పాల్గొన్నారు.

నేడు లక్ష బిల్వార్చనకు అంకురార్పణం

తిరుచానూరు: యోగిమల్లవరంలోని పరాశరేశ్వర స్వామి ఆలయంలో 2 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న లక్ష బిల్వార్చనకు మంగళవారం సాయంత్రం అంకురార్పణ చేయనున్నట్టు ఈఓ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం 7 గంటలకు అంకురార్పణ, వాస్తుశాంతి, కలశస్థాపన ఉంటాయన్నారు. 2 నుంచి 6వ తేదీ వరకు ప్రతి రోజూ లక్ష బిల్వార్చన జరుగుతుందన్నారు. 7వ తేదీ వేకువజామున 3 నుంచి 5 గంటల వరకు పరాశరేశ్వర స్వామి వారికి మహాన్యాస రుద్రాభిషేకం, పూర్ణాహుతి, కలశాభిషేకం జరుగుతాయన్నారు. దంపతులు రూ.300 టికెట్టు కొనుగోలు చేసి పూజలో పాల్గొనవచ్చని తెలిపారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

తిరుపతి రూరల్: ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ మిషన్(ఈజీఎం), డీఆర్‌డీఏ సంయుక్తంగా తిరుపతి రూరల్ వెలుగు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. రైజింగ్ స్టార్ మొబైల్, చెన్నైకు చెందిన ఫ్యాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధులు ఈ మేళాలో పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి 92 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. రైజింగ్ స్టార్‌కు 38 మం ది, ఫ్యాక్స్‌కాన్‌కు 14 మంది ఎంపికైనట్లు రూరల్ వెలుగు ఏపీఎం నాగేశ్వరరావు తెలిపారు.

సెన్సార్ బోర్డు సభ్యురాలిగా గాలి పుష్పలత



తిరుపతి గాంధీరోడ్డు : సెంట్రల్ సెన్సార్ బోర్డు ఆఫ్ ఫిలిమ్ సభ్యురాలిగా గాలిపుష్పలతను నియమి˘స్తూ కేంద్ర ఇన్ఫర్మేషన్ బ్రాడ్‌కాస్టింగ్ వారు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె రెండేళ్లపాటు అందులో పనిచేస్తారు. బీజేపీలో కష్టపడిన వారికి గుర్తింపు లభిస్తుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

3 నుంచి ఊంజల్ మహోత్సవం



ఎస్పీకి భగవద్గీత అందజేస్తున్న ఇస్కాన్ మందిరం నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: ఇస్కాన్ మందిరంలో ఈనెల 3 నుంచి 6వ తేదీ వరకు రాధా గోవిందుల ఊంజల్ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఇస్కాన్ పీఆర్వో లీలాపారాయణదాస్ తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి ముందు దేశవ్యాప్తంగా అన్ని ఇస్కాన్ మందిరాల్లో ఈ ఊంజల్ మహోత్సవాలు నిర్వహించడం ఆనవాయిగా వస్తోందని పేర్కొన్నారు.

బందోబస్తు ఏర్పాట్లకు వినతి

ఈనెల 15న శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకొని ఇస్కాన్ మందిరంలో మూడు రోజుల పాటు జరగనున్న జన్మాష్టమి వేడుకలకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరుతూ ఇస్కాన్ మందిరం నిర్వాహకులు సోమవారం తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతిని కలసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయనకు భగవద్గీత అందజేశారు. ఇస్కాన్ పీఆర్వో లీలాపారాయణదాస్ పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో నాయిని నరసింహారెడ్డి



తెలంగాణ హోం శాఖ మంత్రి, పక్కన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

తిరుచానూరు : తిరుచానూరు పద్మావతి అమ్మవారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం ఎదుట పేష్కార్ రాధాకృష్ణ, సూపరింటెండెంట్ రవి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కుంకుమార్చన సేవలో ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆశీర్వాద మండపంలో ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ఆలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు బుజ్జిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మునీశ్వర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామి, సేవాదళ్ మండల అధ్యక్షుడు మోహన్‌నాయిని నరసింహారెడ్డిని ఘనంగా సత్కరించారు.

చూస్తే ఫిదా

TREND

- నగరంలో నయా మోడల్స్
- ఆకట్టుకుంటున్న లేటెస్ట్ ఫర్నిచర్స్
- హైడ్రాలిక్ కాట్, ఇటాలియన్ మార్బుల్ డైనింగ్ టేబుల్‌కు భారీ డిమాండ్

తిరుపతి తుడా: ఇళ్లు ఎన్ని లక్షలు పెట్టి కట్టామన్నదికాదు.. అందులో వాడే వస్తువులు ఏ బ్రాండెడ్‌కు చెందినవి.. ఎక్కడ నుంచి తీసుకొచ్చారు.. వాటి ప్రత్యేకతలేంటి అన్నదే పాయింట్. అదే వారి ఇమేజ్‌ను తెలియజేస్తుంది. బహుశా తిరుపతిలో కొందరు దీన్నే పాటిస్తున్నట్టు అనిపిస్తోంది. ఇళ్లలో అందమైన ఫర్నిచర్స్ పెట్టేందుకే ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. వీరి అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు కూడా అత్యాధునిక బ్రాండెడ్ కంపెనీలకు చెందిన ఫర్నిచర్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మార్కెట్లోకి సరికొత్త ఫర్నిచర్ అందుబాటులో తెస్తున్నారు. రూ.1,500 నుంచి రూ.1.25 లక్షల విలువచేసే ఫర్నిచర్స్ విక్రయిస్తున్నారు.



ఇటాలియన్ మార్బుల్ డైనింగ్ టేబుల్

ఇటాలియన్ మార్బుల్ డైనింగ్ టేబుల్‌కు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం ఈ మోడల్‌ను అత్యధికంగా కొనుగోలు చేస్తున్నారు. ఖరీదైన ఈ మెడల్ డైనింగ్ టేబుల్ ఎస్ఎస్ స్టీల్ ఫ్రేమ్‌తో రూపొందించారు. ఆరుగురు కూర్చొనేలా దీని కెపాసిటీని తీర్చిదిద్దారు. దీని విలువ రూ.64 వేలు. మరింత విశాలమైన మోడల్ ఖరీదు రూ.84 వేలు.






కంఫర్ట్‌బుల్ కాట్

హైడ్రాలిక్ కాట్ సరికొత్తగా మార్కెట్లోకి వచ్చింది. దీన్ని హైడ్రాలిక్ సిస్టమ్‌తో తయారుచేశారు. సగం కాట్‌ను ఇరువైపులా లిఫ్ట్ చేసుకోవచ్చు. అత్యధిక స్టోరేజ్‌కు వెసులుబాటు కల్పించారు. కాట్ రేటు రూ.49వేలు. రూ.25 వేల నుంచి రూ.43 వేల విలువచేసే బెడ్ ఏర్పాటు చేసుకోవచ్చు.



షోకేస్ డ్రస్సింగ్ టేబుల్స్

ఇప్పుడు కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన ఈ టేబుల్స్‌లో బెడ్ రూమ్‌లో షోకేస్ పెట్టుకునేందుకు అనువుగా మార్పు చేసి మార్కెట్‌లోకి విడుదల చేశారు. వీటికి మంచి డిమాండ్ ఉంది. ఇంపోర్టెడ్ ఫినిషింగ్‌తో వీటిని విడుదల చేశారు. దీని ఖరీదు రూ.21 వేలు నుంచి రూ.43 వేల వరకు పలుకుతోంది.



మోడల్ టెలిఫోన్ స్టాండ్

స్టీల్ ఫ్రేమ్‌తో మిర్రర్ స్టాండ్లు సరికొత్త మోడల్‌గా విక్రయిస్తున్నారు. దీని ఖరీదు రూ.3.5 వేల నుంచి రూ.7వేల వరకు పలుకుతున్నాయి.

ఎప్పటికప్పుడు కొత్త మోడల్స్



తిరుపతిలో ఆధునిక మోడల్స్‌కు గిరాకీ ఎక్కువ. వీరి అభిరుచులకు తగ్గట్టు కొత్త ఫర్నిచర్స్‌ను అందుబాటులో ఉంచుతాం. క్వాలిటీ, కంఫర్ట్‌బుల్, ఫినిషింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాం. చాలా మంది కొత్తగా వచ్చిన వాటిని కొనుగోలు చేస్తున్నారు.

– అభిరామి బాలాజీ, ఫర్నిచర్స్





కుంభవృష్టి

సాక్షి, తిరుమల : తిరుమలలో సోమవారం కుంభవృష్టిగా వర్షం పడింది. వేకువజాము 1 నుంచి ఉదయం 8 గంటల వరకు ఏకధాటిగా కురిసింది. ఆలయ ప్రాంగణంలో వర్షపు నీరు నిలిచింది. ముందస్తుగా ఫైరింజిన్ తెప్పించారు. ఆలయంలో శ్రీవారిని దర్శించుకుని వచ్చిన భక్తులు వర్షంలో తడుస్తూ వెళ్లడం కనిపించింది. రెండు ఘాట్ రోడ్లలో ఆహ్లాదకర వాతావరణం కనబడింది. వర్షానికి ఈదురు గాలులు తోడుకావడంతో పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.







అద్భుతం.. దశావతార దర్శనం

సాక్షి, తిరుమల: తిరుమల నాదనీరాజనం వేదికపై సోమవారం దశావతారం దర్శనమైంది. దీప్తి హత్వారా బృందం భారత నాట్య ప్రదర్శన చేశారు. ప్రధానంగా శ్రీమహావిష్ణువు దశావతరాలను కళాకారులు తమ నృత్యాభినయంతో కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.





తట్టును Vaccination తరిమేద్దాం..!



పోలియో వ్యాధిని ఎలాగైతే ప్రజలంతా సమష్టిగా నిర్మూలించగలిగారో.. ఇదే తరహాలో మీజిల్స్ (తట్టు), రుబెల్లా (మశూచి) వ్యాధులను నిర్మూలించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్లను జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి పిల్లలకు వేయనున్నారు. ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు ఈ టీకాలను వేయడానికి జిల్లా వైద్య ఆరగ్యోశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

- నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఎంఆర్ టీకాలు
- 10 లక్షల మంది పిల్లలకు వ్యాక్సిన్లు
- 17 వేల మంది సిబ్బంది నియామకం

చిత్తూరు అర్బన్ : తట్టు, మశూచి నివారణకు గాను ఇప్పటి వరకు 9నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు రెండు టీకాలను వేర్వేరుగా వేస్తున్నారు. జూలై 29న వీటిని ఆపేశారు. ఈ రెండు టీకాల స్థానంలో ఎంఆర్ వ్యాక్సిన్ ఒక్కటే వేస్తారు. ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా ఈ టీకా రక్షిస్తుంది. భావితరాల్లో ఈ వ్యాధుల అవశేషాలు కూడా కనిపించకూడదని కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలిసి ఈ టీకాను వేయిస్తోంది.

వేసుకోకుంటే..

తట్టు, మశూచి టీకాలు ఇప్పటికే వేసుకున్న పిల్లలకు సైతం ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 మధ్య తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి. ఈ టీకా వేసుకోకుంటే గర్భం దాల్చిన మహిళలకు అంగవైకల్యం ఉన్న పిల్లలు పుట్టడం, గుండె జబ్బులు రావడం, శరీరంలోని పలు గ్రంథులు ఉబ్బిపోయే అవకాశాలున్నాయి. చిన్నపిల్లల్లో నరాల వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం, ఒక్కోసారి మృత్యువాత పడటం కూడా జరుగుతుంది.

ఎక్కడెక్కడ వేస్తారు..?

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీకాలు వేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ, జిల్లాలోని 102 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఏరియా ఆసుపత్రుల్లో ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తారు. టీకా వేసిన అర్ధగంట పిల్లల్ని అదే ప్రదేశంలో పర్యవేక్షణలో ఉంచుతారు. ఆగస్టు 1 నుంచి 15 వరకు అన్ని విద్యాసంస్థల్లో, 16 నుంచి 31 వరకు అంగన్‌వాడీ, బడి బయటి పిల్లలకు, సెప్టెంబర్ 8 వరకు బస్టాండు, రైల్వే స్టేషన్లు, ఇతర ప్రాంతాల్లో ఎంఆర్ టీకా వేస్తారు.

కలెక్టర్ పర్యవేక్షణ..

టీకాలను ప్రతిరోజూ ఎంతమందికి వేశారు..? ఎక్కడెక్కడ వేశారనే వివరాలను తెలుసుకోవడానికి కలెక్టర్ ప్రద్యుమ్న ఓ యాప్‌ను తయారు చేయించారు. ఇప్పటికే దీనిపై వైద్యాధికారులకు శిక్షణ కూడా ఇప్పించారు. సాయంత్రం 6 గంటలకు జిల్లాలో ఎంతమంది పిల్లలకు ఎంఆర్ టీకాలు వేశారని కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తారు.

జిల్లాలో ఇలా..

టీకాలు వేయాల్సిన పిల్లలు

పట్టణ ప్రాంతాల్లో	గ్రామీణ ప్రాంతాల్లో
1,72,856	7,48,164
పాఠశాలల పిల్లలు	**బడి బయటి పిల్లలు**
6,54,471	2,66,549
టీకాలు వేసే ఆసుపత్రులు 963	**టీకాలు వేసే సిబ్బంది** 17వేల మంది
అందుబాటులో ఉన్న టీకాలు	10.22 లక్షలు



Industrial growth

తలకోనలో గజరాజుల కసరత్తులు

- జూ ఏనుగులకు అటవీ వాతావరణంలో శిక్షణ

కొనసాగుతున్న కుంకీ ఆపరేషన్

తిరుపతి రూరల్ : చిత్తూరు, కడప సరిహద్దు అటవీప్రాంత గ్రామాల్లో పంటపొలాలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమేసేందుకు అటవీశాఖ తలకోన అడవుల్లో కుంకీ(శిక్షణ పొందిన ఏనుగులతో నిర్వహించే తరిమే ప్రక్రియ) ఆపరేషన్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఇన్నాళ్లు జూలో విశ్రాంతి తీసుకున్న గణేష్, సంరక్షణ కేంద్రం నుంచి వచ్చిన వినాయక, జయంత్ పేరు కలిగిన మూడు ఏనుగులకు తలకోన అడవుల్లో ప్రత్యేకంగా అటవీ వాతావరణంలో ముమ్మరంగా శిక్షణ ఇస్తున్నారు. వార్మప్ ఎక్సర్‌సైజులు చేయిస్తున్నారు. బరువులు ఎత్తడం, అడవిలో నడవడం, దాడులు చేయడం, దాడి చేసిన ఏనుగు నుంచి తప్పించుకోవడం వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. మూడు ఏనుగుల్లో ఒకదానిని దారి తప్పిన ఏనుగులా మార్చి మరో రెండు దానిని అదుపులోకి తీసుకునేలా భాకరాపేట రేంజ్ డీఆర్వో రఘునాథ్ ఆధ్వర్యంలో మావటీలు పొన్నుస్వామి, ఏలుమలై, రాములు పర్యవేక్షణలో ప్రాక్టీస్ చేయిస్తున్నారు. రోజు దాదాపు 10 కిలోమీటర్ల మేర అటవీప్రాంతంలో నడిపిస్తున్నారు. పొలాలపై దాడులు చేస్తున్న 18 ఏనుగుల మంద ప్రస్తుతం కల్యాణిడ్యామ్ పరిసరాల్లో ఉందని, మరో రెండు రోజుల్లో శిక్షణ పొందిన ఏనుగులతో మందను అడవిలోకి తరిమేయనున్నట్లు అటవీశాఖకు చెందిన ఓ అధికారి తెలిపారు.





శ్రీసిటీ..

- భారీ పెట్టుబడులతో ప్రగతి వైపు పరుగులు
- యువతకు మెరుగుపడుతున్న ఉపాధి అవకాశాలు
- సెల్‌ఫోన్ల నుంచి రైలుపెట్టెల వరకు అనేక పరిశ్రమల ఏర్పాటు



శ్రీసిటీ బిజినెస్ సెంటర్

పరిశ్రమల భేటీ.. కొలువుల మేటి



శ్రీసిటీ ఏరియల్ వ్యూ

ఒకప్పుడు చిట్టిపొట్టి పొదల చిట్టడవి.. తమిళనాడుకు విసిరేసిన ఆంధ్ర భూభాగంలా కనిపించేది.. చిత్తూరు, నెల్లూరు జిల్లాల సరిహద్దుల్లో అభివృద్ధికి అందనంత దూరంలో బిక్కుబిక్కుమంటూ ఉండేది.. అలాంటిది 'పదేళ్ల కిందట చూసిన ప్రాంతమేనా ఇది!'.. అని మన కళ్లని మనమే నమ్మలేని విధంగా తయారైంది. విశాలమైన రహదారులు.. ఎత్తైన భవనాలు.. రాత్రీ పగలు తేడాలేని దీప కాంతులు.. ఎన్నో ప్రత్యేకతలతో పారిశ్రామిక మహానగరంగా సత్యవేడు శ్రీసిటీ రూపుదిద్దుకుంటోంది.



2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ 8 పరిశ్రమలను ప్రారంభిస్తున్న దృశ్యం (ఫైల్ ఫొటో)

వరదయ్యపాళెం : జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గం పరిధిలో ఉన్న శ్రీసిటీ వివిధ దేశాలకు చెందిన పెట్టుబడుల సిరుల కేంద్రంగా ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకుంది. దేశానికే తలమానికమైన పరిశ్రమలు ఎన్నో ఇక్కడ ఏర్పాటవుతున్నాయి. అదే స్థాయిలో యువతకు ఉపాధి అవకాశాలు దగ్గరవుతున్నాయి. ఇక్కడ వివిధ కంపెనీలకు చెందిన సెల్‌ఫోన్లు తయారవుతున్నాయి. భారీ క్రేన్లు, నిర్మాణాలకు ఉపయోగించే పెద్ద పెద్ద మిషన్లు సిద్ధమవుతున్నాయి. చాకెట్ల ఘుమఘుమలు గుబాళిస్తున్నాయి. సోలార్ ప్యానెళ్ల రెక్కలు విప్పుకుంటున్నాయి. ఇలా ఎన్నెన్నో ఉత్పత్తులకు ఊపిరిపోస్తున్న పారిశ్రామిక మహానగరంగా శ్రీసిటీ పురుడు పోసుకుంటోంది.

కలిసొచ్చిన 08.08.2008..

శ్రీసిటీ పారిశ్రామికవాడ ఏర్పాటుకు 08.08.2008 కలిసొచ్చిన దినంగా చెప్పుకోవాలి. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో ఉన్న సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధిపరంగా ఎంతో వెనుకబడి ఉండడాన్ని గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మహాసంకల్పంతో శ్రీసిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సత్యవేడు, వరదయ్యపాళెం మండలాల పరిధిలో 14 గ్రామాలకు చెందిన రైతుల భూములు 7500 ఎకరాలు తొలి దశలో కేటాయించారు. 2008 ఆగస్టు 8న వైఎస్సార్ చేతుల మీదుగా 8 పరిశ్రమలకు భూమిపూజ చేశారు. అప్పటి నుంచి శ్రీసిటీ జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులతో అంచెలంచెలుగా విస్తరిస్తోంది.

ఇప్పటి వరకు 150 పరిశ్రమలు..

400 పరిశ్రమలు ఏర్పాటే లక్ష్యంగా ఏర్పడ్డ శ్రీసిటీలో ఇప్పటికే 26 దేశాలకు చెందిన 150 కంపెనీలు ఏర్పాటయ్యాయి. అందులో 95 పరిశ్రమల్లో ఉత్పత్తులు ప్రారంభమై ప్రత్యక్షంగా, పరోక్షంగా 35వేల మందికి ఉపాధి లభిస్తోంది. ఎలక్ట్రానిక్స్, టెలీ కమ్యూనికేషన్స్, రక్షణ, సౌరశక్తి, ఏరోస్పేస్ పరికరాల ఉత్పత్తి, కార్లు, భారీ వాహనాలు, రైలు బోగీలు, ఖనిజాలను వెలికితీసే యంత్ర సామగ్రి, హార్డ్‌వేర్ ఉత్పత్తులకు సంబంధించిన భారీ పరిశ్రమలను ఇక్కడ స్థాపించారు. ఆటోమొబైల్ రంగానికి సంబంధించి ఒక్క జపాన్ దేశానికి చెందినవే 16 పరిశ్రమలు నెలకొల్పడం గమనార్హం.

ఒక్క పరిశ్రమలో 9వేల మంది మహిళలు..



శ్రీసిటీలో ఏర్పాటైన తైవాన్ దేశానికి చెందిన మొబైల్ ఫోన్ల తయారీ పరిశ్రమ రైజింగ్ స్టార్ మొబైల్ ఇండియా (ఫాక్స్‌కాన్) కంపెనీలో 9వేల మంది మహిళలు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. మొబైల్ ఫోన్ విడిభాగాలు తీసుకువచ్చి అసెంబుల్ చేయడమే వారు ఇక్కడ చేసే పని.పదో తరగతి చదివిన 18- 24 ఏళ్ల మహిళలను ఈ కంపెనీ యాజమాన్యం ఉద్యోగులుగా ఎంపిక చేసుకుంది. వీరు రూ.10వేల దాకా జీతం పొందుతున్నారు.

ఇదీ విజయ రహస్యం..

దేశంలోని అత్యధిక ఆర్థిక మండళ్లు (ఎస్‌ఈజెడ్) ఖాళీ జాగాలతో, చెట్టు పుట్టలతో బీడుపడగా, శ్రీసిటీ మాత్రం పెద్ద పెద్ద పరిశ్రమలతో విస్తరిస్తూనే ఉంది. ఇదంతా శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి సాధించిన అద్భుతం అని చెప్పవచ్చు. విదేశీ స్వదేశీ పరిశ్రమల కోసం వేర్వేరుగా భూమిని కేటాయిస్తూ, అక్కడ ప్రాంతాలకు అనువైన మౌలిక వసతులను కల్పిస్తున్నారు. 3800 ఎకరాలలో ఎస్‌ఈజెడ్, 2200 ఎకరాలలో డీటీజెడ్‌గా శ్రీసిటీని రూపకల్పన చేశారు.

సౌకర్యాల కల్పన..

శ్రీసిటీలోని వివిధ ప్రాంతాలను కలుపుతూ విశాలమైన రహదారులు, అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థ, మంచినీటి శుద్ధి కేంద్రం, విద్యుత్ పవర్ స్టేషన్, పోస్టాఫీసు, బ్యాంకులు, ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్, సర్వీస్ అపార్ట్‌మెంట్లు నిర్మించారు. దేశం నలుమూలలను కలిపే బ్రాడ్‌గేజ్ లైను మార్గాలు, ఆరు లైన్ల విశాలమైన జాతీయ రహదారి, చెన్నై, ఎన్నూరు, కృష్ణపట్నం ఓడరేవులు, చెన్నై, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయాలు శ్రీసిటీకి అత్యంత సమీపంలో ఉండటంతో పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రదేశాల్లో శ్రీసిటీ ఒకటిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సాధించింది.

ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు..

శ్రీసిటీలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ (ఐఎఫ్ఎంఆర్), చెన్నై బిజినెస్ స్కూల్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), భూములు కోల్పోయిన గ్రామస్తుల పిల్లల విద్యా అవసరాలకు సీబీఎస్ సిలబస్‌తో చిన్మయ మిషన్ ద్వారా చిన్మయ విద్యాలయం స్థాపించారు.

అత్యాధునిక వైద్యసేవలు..

ఇక్కడ 20 పడకలతో శంకర్ నేత్రాలయ కంటి ఆసుపత్రి, ఫ్రాంటియర్ లైఫ్‌లైన్ సంస్థ నిర్వహణలో 24 గంటల హెల్త్ సెంటర్, చిన్న పిల్లల వైద్యసేవల నిమిత్తం కంచి కామకోటికి చెందిన చిల్డ్రన్స్ హాస్పిటల్, మూత్ర పిండాల వ్యాధిగ్రస్తులకు అవసరమైన డయాలసిస్ యంత్రాన్ని ఫ్రాంటియర్ లైఫ్‌లైన్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచారు.

గ్రీన్ సిటీగా..

కాలుష్యరహిత పారిశ్రామిక మహానగరంగా తీర్చిదిద్దడానికి శ్రీసిటీ సెజ్‌కు చెందిన 12శాతం భూమిలో చెట్లు పెంచుతున్నారు. మొక్కల పెంపకానికి 12 హెక్టార్లలో నర్సరీని నిర్వహిస్తున్నారు. దేశంలోనే త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న బహుళ ఉత్పాదక



ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్‌ఈజెడ్)గా గుర్తించబడిన శ్రీసిటీ ఒక ఆదర్శ ఆర్థిక మండలిగా గుర్తింపు సంపాదించుకుంది.

శ్రీసిటీకి దక్కిన అవార్డులు..

శ్రీసిటీని ఉన్నత ప్రమాణాలతో పనిచేస్తున్న పారిశ్రామిక వ్యాపార నగరంగా అభివృద్ధి చేయడంతో పలు సంస్థల నుంచి శ్రీసిటీ అవార్డులను అందుకుంది. అసోచామ్ బెస్ట్ బిజినెస్ అవార్డు, టైమ్స్ నెట్‌వర్క్‌కు



చెందిన మోస్ట్ సస్టైనబుల్ ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీ, డబ్ల్యూసీఆర్‌సీ మోస్ట్ వ్యాలిబుల్ బ్రాండ్ అవార్డు, ఏబీపీ న్యూస్ బ్రాండ్ ఎక్స్‌లెన్స్ అవార్డును శ్రీసిటీ దక్కించుకుంది.

నైపుణ్యాభివృద్ధికి ఉచిత శిక్షణ..

శ్రీసిటీలో ఉపాధి అవకాశాలను పెంచడానికి యాజమాన్యం ప్రత్యేకంగా వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. శ్రీసిటీ హెచ్‌ఆర్డీ శిక్షణా కేంద్రంలో ఐఎఫ్ఎస్ఎల్ సంస్థ ద్వారా ఇప్పటికే 4,500 మంది యువతకు వివిధ చేతివృత్తుల్లో శిక్షణ ఇచ్చారు. అలాగే తడ ఐటీఐలో టీవీఎస్ సంస్థ ఆధ్వర్యంలో మరో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సీమన్స్ సంస్థ ఆధ్వర్యంలో మరో శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, ఇక్కడ ఇంజినీరింగ్, డిప్లొమా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.

కలుపు తీసిన చేతుల్లో కంప్యూటర్లు..

శ్రీసిటీ ఏర్పాటు కాక ముందు కూలి పనులే మా జీవనాధారం. శ్రీసిటీ ఏర్పాటుతో మా జీవనశైలిలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. చదువు తక్కువైనా, శిక్షణ ఇచ్చి సెక్యూరిటీ ఉమెన్‌గా తీర్చిదిద్దారు. కంప్యూటర్‌పై అవగాహన కల్పించడంతో ప్రస్తుతం కంప్యూటర్ ద్వారానే ఎంట్రీ పాసులు ఇస్తున్నాం.

- పరిమళ, రేనా, శ్రీసిటీ గ్రామాలు